## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 29 బుధవారం, మే 1, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8


## ఏపీకి మట్టి, తెలంగాణకు

# గాడిద గుడ్డు ఇచ్చారు

### ::: మోదీపై రేవంత్ ఫైర్

హామీల గురించి అడిగితే తనపై అక్రమ కేసులు పెట్టాలని చూస్తున్నారు

ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్రలు చేస్తోంది

రిజర్వేషన్ల రద్దు కోసమే బీజేపీ 400 సీట్లలో గెలిపించాలని అడుగుతోంది



ప్రధాని నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చాక కర్నాటకకు చెంబు, ఆంధ్రప్రదేశ్‌కు మట్టి, చెంబు నీళ్లు, తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చారని సీఎం రేవంత్ విమర్శించారు. తెలంగాణకు ఈ గుడ్డు ఇచ్చినందుకు బీజేపీకి ఓటు వేయాలా? అని ప్రశ్నించారు. మంగళవారం సాయంత్రం భూపాలపల్లిలో జరిగిన జనజాతర సభలో మాట్లాడుతూ%ౌ% అమిత్ షాను కేసీఆర్ ఆవహించినట్లున్నారని ఎద్దేవా చేశారు. వరంగల్‌కు ఔటర్ రింగ్ రోడ్డు, ఎయిర్ పోర్టు రాకుండా ప్రధాని మోదీ అడ్డుకున్నారని సీఎం రేవంత్ ఆరోపించారు. హామీల గురించి అడిగితే తనపై అక్రమ కేసులు పెట్టాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్ర చేస్తోందని అన్నారు. రిజర్వేషన్ల రద్దు కోసమే బీజేపీ 400 సీట్లలో గెలిపించాలని అడుగుతోందన్నారు. రాముడి పేరు చెప్పి ఓట్లు అడుగుతున్నారని ఫైర్ అయ్యారు. సాధారణంగా సీతారాముల కల్యాణం చేసిన తర్వాత అక్షితలు ఇస్తారని, కానీ కల్యాణం జరగకముందే బీజేపీ నేతలు ఇక్కడ అక్షితలు పంచారని రేవంత్ మండిపడ్డారు. రాముడిని బీజేపీ అవమానించిందన్నారు. తామంతా రాముని భక్తులమేనని స్పష్టం చేశారు. తమకంటే గొప్ప హిందువులు ఉన్నారా? అని ప్రశ్నించారు. హిందువులను తాము ఓటు బ్యాంకులాగా ఉపయోగించుకునేది లేదన్నారు.



## కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒకే గూటి పక్షులు: ప్రధాని మోదీ

కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలపై వారసత్వ పన్ను విదిస్తుందని ప్రధాని మోదీ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ వేర్వేరు కాదని.. రెండూ ఒకే గూటి పక్షులని, పరస్పరం సహకరించుకుంటున్నాయని అన్నారు. అమిత్ ఫేక్ వీడియోపై కూడా సీఎం రేవంత్ రెడ్డిని టార్గెట్ చేస్తూ మోదీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. మెదక్ జిల్లా అల్లాదుర్గంలో నిర్వహించిన బహిరంగ సభలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై మోదీ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్ ను కాంగ్రెస్ పార్టీ అవినీతి ఊబిలోకి నెట్టివేసిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పాలనలో అవినీతి ఏ స్థాయిలో జరిగిందో, ఈ పదేళ్లలో దేశం ఎంతగా అభివృద్ధి చెందిందో ప్రజలందరూ చూశారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న చోట పంచ సూత్రాలతో పాలన చేస్తుందని ఎద్దేవా చేశారు. అవినీతి, అబద్ధాలు, మాఫియా, కుటుంబపాలన, ఓటు బ్యాంకు రాజకీయాలు కాంగ్రెస్ చేస్తుందని ఆరోపించారు. దేశంలో మళ్లీ పాతరోజులు తీసుకురావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలపై వారసత్వ పన్ను విధిస్తుందని అన్నారు. 'కాంగ్రెస్ తెలంగాణలో డబుల్ ఆర్ ట్యాక్స్ తెచ్చింది. వ్యాపారులు, కాంట్రాక్టర్లు దొంగదారిలో డబుల్ ట్యాక్స్ కడుతున్నారు. డబుల్ ఆర్ అంటే ఎవరో మీకు అర్థమై ఉంటుంది. డబుల్ ఆర్ ట్యాక్స్ తో బ్లాక్ మనీ ఢిల్లీకి చేరుతోంది. డబుల్ ఆర్ ట్యాక్స్ ను అడ్డుకోకపోతే సర్వనాశనం తప్పదు. గతంలో బీఆర్ఎస్ రాష్ట్రాన్ని నాశనం చేసింది. ఇప్పుడు కాంగ్రెస్ అదే పని చేస్తోంది. లిక్కర్ స్కామ్ లో బీఆర్ఎస్ నేతలతో పాటు.. ఢిల్లీలో కాంగ్రెస్ మిత్రపక్ష నేతలున్నారు. వంద రోజుల్లో రుణమాఫీ అని కాంగ్రెస్ మోసం చేసింది. క్వింటాల్ కు రూ.500 బోనస్ అని బోగస్ మాటలు చెప్పారు. బీజేపీ వల్లే మహిళలకు రక్షణ.. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తేనే ప్రజల సంపదకు రక్షణ. అయోధ్యలో రామమందిర నిర్మాణం.. 500 ఏళ్లుగా భారతీయుల స్వప్నం. మీ ఓటు వల్లే రామామందిర నిర్మాణ సాధ్యమైంది. హైదరాబాద్ లో పండుగ జరుపుకోవాలంటే ఎన్నో ఆంక్షలున్నాయి. ఓ వర్గం ఓట్ల కోసమే హైదరాబాద్ లో.. ఆంక్షలు విధించారు' అంటూ మోదీ విమర్శలు చేశారు.

## మోదీ.. దమ్ముంటే రేవంత్‌పై ఈడీ వెయ్

### కొత్తగూడెం రోడ్‌షోలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్



హైదరాబాద్, ఏప్రిల్ 30 : ప్రధాని నరేంద్రమోదీ, సీఎం రేవంత్‌రెడ్డి ఇద్దరూ ఒకటేనని, పైకి మాత్రమే వేర్వేరుగా కనిపిస్తున్నట్టు నాటకాలు అడతారని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ధ్వజమెత్తారు. ఇద్దరూ మిలాఖత్ కాకపోతే రేవంత్‌పై విచారణకు ఆదేశించాలని, ఆర్ఆర్ ట్యాక్స్‌పై ఈడీతో విచారణ జరిపించాలని మోదీని డిమాండ్ చేశారు. వీరిలో ఎవరికి ఓటేసినా గోదావరిలో వేసినట్టేనని, రాష్ట్రానికి ఎలాంటి లాభం ఉండబోదని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీ కథ అయిపోయిందని.. తెలంగాణ కోసం, తెలంగాణ ప్రజల హక్కుల కోసం పోరాడే ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని పేర్కొన్నారు. మంగళవారం కొత్తగూడెం రోడ్‌షోలో కేసీఆర్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్రమోదీ ఆందోల్ సభలో మాట్లాడుతూ ఈ ముఖ్యమంత్రి 'ఆర్ ట్యాక్స్' వసూలు చేస్తున్నారని అన్నారని, అది నిజమే అయితే, ఇద్దరూ మిలాఖత్ కాకపోతే వెంటనే రేవంత్‌పై విచారణకు ఆదేశించాలని మోదీని డిమాండ్ చేశారు. వెంటనే ఈడీ, ఐటీని దించాలని, ఎక్కడెక్కడ దొంగతనం జరిగిందో పట్టుకోవాలని సవాలు విసిరారు. ఇవన్నీ మోదీకి చేతకాకే మీదికి నాటకాలు ఆడుతున్నారని, కచ్చితంగా ఇద్దరూ ఒక్కటేనని పేర్కొన్నారు.

## చంద్రబాబును నమ్మితే గోవిందా గోవిందా: జగన్



చంద్రబాబును నమ్మి ఓటు వేస్తే.. బిందెడు పన్నీరు బూడిదలో కలిపినట్టేనని, ఆయనను నమ్మటమంటే కొండచిలువ నోట్లో తల పెట్టినట్టేనని ఏపీ సీఎం జగన్ తీవ్ర వ్యాఖ్యాలు చేశారు. వైసీపీ ఎన్నికల ప్రచార భేరీ రెండో రోజు సందర్భంగా సోమవారం ఉత్తరాంధ్ర అనకాపల్లి జిల్లా చోడవరం కొత్తూరు జంక్షన్ లో జరిగిన సభలో జగన్ మాట్లాడారు. సభలో జన జాతర కనిపించింది. జగన్ ఆంద్యంతమూ ప్రజలను ఆకట్టుకునే రీతిలో ప్రసంగించారు. మరీ ముఖ్యంగా గోవిందా.. గోవిందా నామస్మరణతో జనాన్ని ఉర్రూతలూగించడమే కాదు.. అందరినీ ఆకట్టుకున్నారు. ప్రస్తుతం జరిగే ఎన్నికలు ఎంపీలు, ఎమ్మెల్యేల కోసం కాదు, ప్రతి పేదింటిలో అభివృద్ధి, ప్రతీ పేద కుటుంబం తలరాతను నిర్ణయించే ఎన్నికలన్నారు. జగన్ కు ఓటేస్తే పథకాలన్నీ కొనసాగుతాయని, పొరపాటున చంద్రబాబుకి ఓటేస్తే పథకాలన్నీ ఆగిపోతాయని సీఎం వివరించారు. చంద్రబాబును నమ్మితే.. మోసంతో ప్రజలు ఎలా అతలాకుతలం అవుతారో? నమ్మించి ఏమేమి గోవిందా చేశాడో గుర్తు చేసుకుందామని.. 2014 ముఖ్య హామీలంటూ ఇదే.. అంటూ చంద్రబాబు సంతకం చేసి పవన్ కళ్యాణ్, నరేంద్ర మోదీ సహా మూడు ఫోటోలతో హామీల పాంప్లెట్ చూపిస్తూ గుర్తుందా అని సీఎం జగన్ ప్రశ్నించారు.



## బీజేపీ, టీడీపీ, జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టో విడుదల..

అమరావతి: ఏపీ ఎన్నికల కు టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ఉమ్మడి మ్యానిఫెస్టోను మంగళవారం విడుదల చేసింది. ఉండవల్లిలో టీడీపీ అధినేత చంద్రబాబు నివాసంలో మూడు పార్టీల నేతలు దీన్ని ఆవిష్కరించారు. చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్, భాజపా రాష్ట్ర ఇన్చార్జ్ సిద్ధార్థనాథ్ సింగ్ ఇతర ముఖ్య నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**మ్యానిపెస్టలోని ముఖ్యమైన హామీలు ..**

మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం.. దీపం పథకం కింద ప్రతి ఇంటికి ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితం.. ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1,500 చొప్పున ఏడాదికి రూ.18 వేలు అందజేత.. నిరుద్యోగ యువతకు నెలకు రూ. 3 వేల చొప్పున భృతి.. యువతకు ఏటా 4 లక్షల చొప్పున ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు.. ప్రతి ఇంటికీ ఉచిత కుళాయి కనెక్షన్. స్వచ్ఛమైన తాగునీటి సరఫరా.. 'తల్లికి వందనం' కింద చదువుకుంటున్న పిల్లలకు ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15 వేల చొప్పున ఆర్థిక సాయం.. రైతులకు ఏడాదికి రూ.20 వేల చొప్పున పెట్టుబడి సాయం.. ఆక్వారైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్.. ప్రతి పేద కుటుంబానికి రెండు సెంట్ల ఇంటి స్థలం. నాణ్యమైన సామగ్రితో మంచి ఇంటి నిర్మాణం.. ఇసుక ఉచితం.. భూ హక్కు చట్టం రద్దు.. సముద్ర వేట విరామ సమయంలో మత్స్యాకారులకు రూ.20వేల సాయం.. ఇసుక ఉచితం.. భూ హక్కు చట్టం రద్దు.. సముద్ర వేట విరామ సమయంలో మత్స్యాకారులకు రూ.20వేల సాయం.. బోట్ల మరమ్మతులకు ఆర్థిక సాయం.. చిరు వ్యాపారులకు వడ్డీలేని రుణాలు.. బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం. వృద్ధాప్య పింఛను నెలకు రూ.4వేలు, పెంచిన పింఛను ఏప్రిల్-2024 నుంచి అమలు. బీసీలకు 50ఏళ్లకు నెలకు రూ.4వేల పింఛను. రాజధానిగా అమరావతి కొనసాగింపు. కలలకు రెక్కలు పథకం ద్వారా వడ్డీలేని రుణాలు. ఎంఎస్ఎంఈలు, అంకుర సంస్థలకు రూ.10లక్షల రాయితీ, ఎన్డీయే తెచ్చిన 10శాతం ఈబీసీ రిజర్వేషన్లు అమలు. చట్టసభల్లో బీసీలకు 18శాతం రిజర్వేషన్ల కోసం కేంద్రంతో సంప్రదింపులు, బీసీ సబ్ ప్లాన్ ద్వారా ఐదేళ్లలో రూ.1.50లక్షల కోట్లు ఖర్చు. ఉద్యోగుల సీపీఎస్ సమీక్షించి సరైన పరిష్కార మార్గం సూచిస్తాం. ఔట్ సోర్సింగ్, అంగన్వాడీ ఉద్యోగులకు న్యాయం చేస్తాం. వాలంటీర్లకు రూ.10వేల గౌరవ వేతనం. కాపు సంక్షేమం కోసం రూ.15వేల కోట్లు ఖర్చు చేస్తాం. ఆదరణ పథకం కింద ఏటా రూ.5 వేల కోట్లతో పరికరాలు. అగ్రవర్ణాల్లో ఉండే పేదలకు కూడా న్యాయం చేస్తాం. దోబీ ఘాట్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్. ఆలయాల్లో పనిచేసే నాయీబ్రాహ్మణులకు రూ.25 వేల గౌరవ వేతనం. గీత కార్మికులకు మద్యం దుకాణాల్లో 10శాతం రిజర్వేషన్లు. చేనేత మరమగ్గాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్.



## నీటి రీసైకిల్, రియూస్ విధానం పాటించాలి : వాటర్ ఎయిడ్ ఇండియా అధికారులు

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 30, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల మండలం.మాచర్ల మండల పరిధిలోని పశువేముల గ్రామంలో వాటర్ ఎయిడ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్మించిన మురుగు నీటి శుద్ధీకరణ నిర్మాణాన్ని బ్లాక్ కోఆర్డినేటర్ మాడెబోయిన గురు ప్రసాద్, సి ఎఫ్ రవి వర్మ లు మంగళవారం పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో గురుప్రసాద్ మాట్లాడుతూ నీటిని తక్కువ వినియోగించటం, పునర్వి నియోగించటం, శుద్ధిచేసి వినియోగించే మూడు పద్ధతుల గురించి వివరించారు. గ్రామస్తులు అందరూ ఈ పద్ధతులను పాటించటం ద్వారా నీటి నిల్వలు పెంచుకోవచ్చని తెలిపారు. ఇప్పటికే గ్రామంలో ఆరు వాన నీటి పరిరక్షణ నిర్మాణాలు, ఒక నీటి ట్యాంకు, ఒక ట్యాంకు కు మరమ్మత్తులు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూసర్ గ్రూవు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరికలు

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 30, పల్నాడు జిల్లా,మాచర్ల నియోజకవర్గం, మాచర్ల టౌన్. పట్టణంలోని 21వ వార్డులో గల లింగబలిజ కులానికి చెందిన 40 కుటుంబాలు వైసీపీ పార్టీని వీడి టీడీపీ లోకి రావటం జరిగింది. వారికి ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లిఖార్జున రావు , యెనుముల కేశవరెడ్డి , మాచర్ల టౌన్ అధ్యక్షులు కొమెర దుర్గారావు , కంభంపాటి చంటి, గాజుల గణేష్ , కనగంటి కోటేశ్వరరావు మరియు టీడీపీ,జనసేన నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ముస్లిమ్స్ కు ద్రోహం చేస్తూ...! ముస్లిమ్స్ రాజకీయంగా సమాధి చేసిన, "జగన్మోహన్ రెడ్డిని" ఓడిద్దాం

### ఆంధ్రప్రదేశ్ రోడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్" జి. గులిజర్ భాష".. బీకాం, బీడీ రాష్ట్ర వ్యాప్తంగా తమ ముస్లిమ్స్ కు జరిగిన అన్యాయాన్ని వ్యక్తపరిచారు




అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ ఏప్రిల్ 30 జన సముద్రం న్యూస్ 2019 సం,, నుండి 2024 సం,,5 సంవత్సరాలు పరిపాలించిన జగన్మోహన్ రెడ్డి ముస్లింలకు ద్రోహం చేస్తూ ముస్లింలకు రాజకీయంగా సమాధి చేసిన వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు జగన్ ఓడిద్దాం..ముస్లిం సమాజాన్ని ఓటు బ్యాంకుగానే చూస్తూ... వాడుకుంటూ... ఉన్నా జగన్ భాయ్..? పదుల సంఖ్యలో పదవులు ఇవ్వడమే తప్పు... సొంతంగా నిర్ణయాలు తీసుకోలేని న్యాయకత్వం ఇచ్చిన జగన్ భయ్యా...ఈ రాష్ట్రానికి ఉపముఖ్యమంత్రిని చేసినాను అని చెప్పుకుంటున్న జగన్ భయ్యా ,, ఆయన ఎలాంటి సొంత నిర్ణయాలు తీసుకోలేని దౌర్భాగ్య స్థితిలో ఉండడం , ఎంతవరకు సామాజిక న్యాయమని అడుగుతున్నాను జగన్ భయ్యా ...!పేరుకు మైనార్టీలు,, ముస్లింలు అని చెప్పుకొని కాలం వెళ్లి బుచ్చుకుంటున్న జగన్ భయ్యా... పనికిరాని పేపర్ల ఉపముఖ్యమంత్రిగా చేసి, రిమోట్ కంట్రోల్ లో పెట్టుకున్న జగన్ భయ్యా...బిజెపి ...బిజెపి.. అని ఒంటి కాలు మీద ఎగురుతున్నట్లు చూపిస్తూ, వైయస్సార్సీపీకి మరియు బిజెపితో ఎటువంటి పొత్తు లేదు అని చెబుతూ ,ముస్లింలకు సంబంధించిన వ్యతిరేక చట్టాలకు... ఉభయ సభలో... ముస్లింలకు వ్యతిరేకంగా తమ 21 మంది ఎంపీలతో, గుంప గుత్తిగా మద్దతు తెలిపిన జగన్ భయ్యా.. ఎన్ .ఆర్ .సి .%ఢ% ఎన్ పి ఆర్ కు సంబంధించిన బిల్లును ఉభయ పార్లమెంటులో మద్దతు తెలిపిన వైఎస్సార్సీపీ అధ్యక్షుడు జగన్ భయ్యా..ముస్లింల, "హిజాబు ను" దక్షిణ భారతదేశంలోని ముఖ్యమంత్రులు అందరూ ఖండించారు... కానీ మన జగన్ భయ్యా కనీసము హిజాపైన మాట్లాడిన దాఖలాలే లేవు...ఇదేనా సామాజిక న్యాయమని మిమ్మల్ని ప్రశ్నిస్తున్నాను వైయస్ జగన్మోహన్ రెడ్డి భయ్యా..1. అధికార పార్టీ వైఎస్సార్ వేధింపులు భరించ లేక నంద్యాలకు చెందిన "అబ్దుల్ సలాం కుటుంబం"... అతని భార్య పిల్లలు రైల్వే ట్రాక్ పై ఆత్మహత్య చేసుకోవడానికి కారకులైన వైయస్సార్ సిపి నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవి..? .2. సంక్షేమం పేరుతో మైనార్టీలను మోసం చేసిన జగన్మోహన్ రెడ్డి భయ్యా ...3. 2019 నుండి 23 వరకు ఐదేళ్లలో 4542.49 కోట్లు ఖర్చు చేశామని చెబుతూనే వారి సంక్షేమం ఎక్కడి ఇచ్చావు చెప్పు జగన్మోహన్ రెడ్డి భయ్యా. 4. దుల్హన్ పథకం ఎక్కడ జగన్ భయ్యా. 5. మా ముస్లిమ్స్ కు ఎటువంటి సబ్సిడీ లోన్స్ లేకుండా చేశావు కాదు భయ్యా.6. హార్స్ హౌస్ లు ఎక్కడ భయ్యా.. 7. మా మత గురువులకు శాలరీ ఎక్కడ భయ్యా..8. మాకు రంజాన్ తోపా ఎక్కడ భయ్యా.. 9. మా ముస్లిమ్స్ కు షాదీ మండపాలు ఎక్కడ భయ్యా..10. మసీదులకు గాని బర్రెల గ్రౌండ్లోకి గాని కాంపౌండ్ వాల్ ఎక్కడ భయ్యా..11. రంజాన్ నెలలో మసీదులకు పెయింటింగ్ ఫండ్స్ ఎక్కడ భయ్యా.. ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నటువంటి మా ముస్లిమ్స్ సత్తా ఏంటో జగన్మోహన్ రెడ్డికి చూపిస్తాం అంటూ చెప్పుకొచ్చారు జి. గులిజర్ భాష బీకాం, బీఈడీ, స్టేట్ డైరెక్టర్ ..ఆంధ్ర ప్రదేశ్ రోడ్స్, డెవలప్మెంట్ కార్పొరేషన్ ...

# పులివెందుల సొంత గడ్డపై "వైయస్ భారతి రెడ్డి కి"... చేదు అనుభవం

**మా తాతలు, ముత్తాతలు నుంచి, వారసత్వంగా వస్తున్న మా భూములు పాస్ పుస్తకాలపై...! మీ భర్త అయినటువంటి జగన్ ఫోటో పెట్టడం ఏంటి అమ్మ...?**

**వైఎస్ఆర్సిపి నాయకుడు... "భాస్కర్ రెడ్డి" అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పలేక... వెనుదిరిగిన" వైఎస్ భారతి రెడ్డి"**



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ ఏప్రిల్ 30 జనసముద్రం న్యూస్ ఉమ్మడి కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం లో.. కుమ్మరపల్లి గ్రామంలో ప్రచారానికి వెళ్లినటువంటి ఆపద్ధర్మ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వారి సతీమణి "వైఎస్ భారతి రెడ్డికి" చేదు అనుభవం ఎదురైనది, సొంత పార్టీ నాయకుడే "భాస్కర్ రెడ్డి" అనే రైతు భారతి రెడ్డితో మా తాత , ముత్తాతలు కాలం నుండి, మా వారసత్వంగా వస్తున్న భూమికి , ఈ పాస్ బుక్కులు ఉన్నాయి, కానీ ఇప్పుడు జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మా పాస్ బుక్కులపై జగన్ ఫోటో ఉండడం ఏంటమ్మా ...! అప్పుడు పెద్దాయన రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు గానీ... చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గానీ... అంత ముందు ఉన్న వాళ్ళు గాని, ఎవరు ఇటువంటి పని చేయలేదు, మీరు స్వయానా జగన్మోహన్ రెడ్డికి సతీమణి కాబట్టి మీకు చెప్పుకుంటున్నాము.... అంటూ చెప్పుకొచ్చారు, అంతేగాక ఎంతసేపు బీసీలు, ఎస్సీ, ఎస్టీలు మాత్రమే.. నేను తోడుగా ఉంటాను, అమ్మ, తమ్ముడు, అన్న, చెల్లి ,అవ్వ ,తాత, అంటాడు తప్ప.... ?మా రైతు అంటూ మా రైతుల కష్టాలు గురించి ఏరోజు మాట్లాడలేదు, అంటూ వైఎస్ భారతి రెడ్డిని సొంత పార్టీ వ్యక్తి నిలదీయడంతో ....ఏమీ సమాధానం చెప్పలేక "కుమ్మరపల్లి నుంచి" వెన్నుతిరిగి వెళ్ళిపోవడం జరిగినది, ఈ విషయం జరిగిన తరువాత పులివెందుల నియోజకవర్గంలో పెద్ద హాట్ టాపిక్ గా జనాలు చెప్పుకుంటున్నారని విశ్లేషకులు చెప్పుకొచ్చారు, ఈ విషయమై కొన్ని చానల్స్ లో కూడా రావడం జనాలు గుసగుసలు పడటం చర్చనీయమైనది, తన సొంత ఊరికైనా పులివెందుల ప్రజలకి న్యాయం చేయలేని వాడు.. రాష్ట్రానికి ఏం న్యాయం చేస్తాడు..! అంటూ జనాలు గుసగుసలు పడటం గమనార్ధకం.

# వైయస్సార్సీపీని వీడిన జిల్లా అధికార ప్రతినిధి తాడికొండ మురళి



జనసముద్రం న్యూస్, కోయ్యలగూడెం మండల రిపోర్టర్, ఈ.మనోహర్, ఏప్రియల్ 30, ఏలూరు జిల్లా, కొయ్యాలగూడెం మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఇమడలేక ఆ పార్టీని వీడతున్నట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏలూరు జిల్లా అధికార ప్రతినిధి తాడికొండ మురళి కృష్ణ పేర్కొన్నారు కొయ్యలగూడెంలోని ఆయన నివాసం వద్ద సోమవారం ముఖ్య నాయకులు అనుచరులతో కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పదవికి మరియు ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు పోలవరం నియోజకవర్గం లో శాసనసభ్యులు పనితీరు నియంత పోకడగా ఉందని ఎవరిమాటా వినటం లేదని సీనియర్లకు గుర్తింపు లేదని అందులో భాగంగానే తాను పార్టీని వీడుతున్నట్లు ఆయన తెలిపారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడిన వెంటనే తాను కూడా కాంగ్రెస్ పార్టీని వీడి జగన్మోహన్ రెడ్డి వెంట నడిచానని అయినా గుర్తింపు కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు తమ రాజీనామా లేఖను జిల్లా పార్టీ అధ్యక్షులకు పంపనున్నట్లు మురళీకృష్ణ తెలియజేశారు ఆయనతోపాటుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీసీ సెల్ నాయకులు కాసగాని గోపాలకృష్ణ గోకలే. సీనియర్ నాయకులు చిన్నంగాధరరావు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు చిన్నం పుణ్యవతి మట్టా శ్రీనివాస్ వాకా సుబ్బారావు పట్టపగలు శ్రీను లతోపాటుగా ముఖ్య నాయకులు కార్యకర్తలు సుమారు 50 మంది మురళీకృష్ణ తో పాటు రాజీనామాలు సమర్పించినట్లు ఆయన తెలియజేశారు ఇంకా మిగతా తన అభిమానులను కార్యకర్తలను అనుసరించి వారి అభిప్రాయాలను స్వీకరించి త్వరలోనే ఏ పార్టీలో జాయిన్ అయ్యేది ప్రకటిస్తానని మురళీకృష్ణ తెలిపారు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పోలవరం నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటమి తథ్యమని ఆయన జోష్యం చెప్పారు ఈ కార్యక్రమంలో తగరం వినోద్. కుమార్ కండెల్లి శివ . మట్టా శ్రీనివాస్ .మేకల సత్య తేజ సంకు మధుబాబు ఏడుకొండలు పడిందల నాని తదితరులు పాల్గొన్నారు

# ఏప్రిల్‌లో ఉష్ణోగ్రత 100 ఏళ్ల రికార్డు బద్దలు.. మేలో వాతావరణం ఎలా ఉంటుందో?

**మరో ఐదు రోజుల్లో విపరీతమైన వేడి**

**ఉష్ణోగ్రతల నుంచి మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి తీసుకోవాల్సిన చర్యలు**



ఏప్రిల్, మే నెలలకు సంబంధించి ఈ రెండు నెలలు ఇతర సంవత్సరాల కంటే అత్యధిక ఉష్ణోగ్రతలు ఉండవచ్చని వాతావరణ శాఖ గతంలో కూడా చెప్పింది.వాతావరణ శాఖ అధికారులు ఈ సందర్భంగా ప్రజలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని విజ్ఞప్తి చేశారు.ఏడాది ఏడాదికి ఎండ వేడిమి, వేడి గాలుల తీవ్రత పెరిగిపోతోంది. ఉక్కబోతతో జనం అల్లాడిపోతున్నారు. ఒకలాంటి విచిత్ర వాతావరణం ఏప్రిల్ నెలలో కనిపించింది. ఈ నెలలలో రికార్డ్ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 103 సంవత్సరాల తర్వాత అన్ని రికార్డులను బద్దలు కొట్టింది. చాలా చోట్ల ఉష్ణోగ్రత వేడి 43 డిగ్రీలకు చేరుకుంది. అంతేకాదు తాజాగా మే నెలలో వాతావరణం ఎలా ఉంటుందో వాతావరణ శాఖ సమాచారం ఇచ్చింది.వాతావరణ శాఖ ఏప్రిల్ నెలలో 1921-2024 మధ్యకాలంలో ఉష్ణోగ్రతలు ఉన్న డేటాను పంచుకుంది. దేశంలోని అనేక ప్రాంతాల్లో ఏప్రిల్ నెల అత్యంత వేడి నెలగా ఉన్నదని ఈ డేటా చూపుతోంది. ఇక మరో ఐదు రోజుల్లో ఇది మరింత వేడిగా మారనుంది. %×వీణ% ప్రకారం దేశంలోని తూర్పు, దక్షిణ ద్వీపకల్పంలో తీవ్రమైన వేడిగాలుల ప్రభావం కనిపిస్తోంది.మరో ఐదు రోజుల్లో విపరీతమైన వేడి..ఈ తీవ్రమైన ఉష్ణోగ్రతలు, వడగాల్పులు రాబోయే ఐదు రోజుల పాటు కొనసాగనున్నాయి. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏంటంటే.. ఈ సమయంలో ఓటింగ్ జరగాల్సిన చోట్ల వేడి ఎక్కువగా ఉంటుంది. బెంగాల్, బీహార్, జార?ండ్, ఒడిశాలోని కొన్ని ప్రాంతాల్లో వేడిగాలులు వీచే అవకాశం ఉంది. దీంతో పాటు కర్నాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో తీవ్ర వేడిగాలులు వీచే అవకాశం ఉంది.ఉష్ణోగ్రతల నుంచి మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి తీసుకోవాల్సిన చర్యలు:ఇంట్లోనే ఉండండి, కిటికీలు, తలుపులు మూసి ఉంచండి. వీలైనంత వరకు ప్రయాణం మానుకోండి. కాంక్రీట్ నేలపై పడుకోవద్దు. కాంక్రీట్ గోడలకు అనుకుని కుర్చుకోవద్దు. ఎలక్ట్రానిక్ పరికరాలను అన్‌ప్లగ్ చేసి ఉంచండిఎండల వేడి నేపథ్యంలో పశ్చిమ బెంగాల్, ఒడిశా, బీహార్, రాయలసీమ వంటి ప్రాంతాల్లో హీట్ స్ట్రోక్ ప్రమాదం కలగనుందని రెడ్ అలర్ట్ ను వాతావరణ శాఖ జరీ చేసింది, హిమాలయ పర్వత ప్రాంతాలు, పశ్చిమ బెంగాల్, సిక్కిం, తెలంగాణ, కర్ణాటక వంటి ప్రాంతాలకు ఆరెంజ్ అలర్ట్ ను జారీ చేశారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి స్థానిక జనసేన పార్టీ చేరిక



జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, ఈ.మనోహర్ , ఏప్రియల్ 30,ఏలూరు జిల్లా, కొయ్యాలగూడెం మండలంలో జనసేన పార్టీ తోనే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి సాధ్యమవుతుందని కొయ్యలగూడెం సూర్యా హెూంనీడ్స్ అధినేత గెడ్డం సతీష్ పేర్కొన్నారు కొయ్యలగూడెంలోని తమ కులానికి చెందిన 55 కుటుంబాలతో కలిసి 552 మంది సభ్యులతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి స్థానిక జనసేన నాయకులు దుగ్గిన శ్రీను ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరినట్లు సతీష్ తెలిపారు. వీరందరికీ మెట్ట ప్రాంత సీనియర్ నాయకులు కరాటం రాంబాబు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించినట్లు ఆయన పేర్కొన్నారు ఎంతో కష్టపడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి మరియు పార్టీ గెలుపునకు ఎంతో కృషి చేసిన తనకు ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గుర్తింపు కరువైందని పట్టించుకున్న నాథుడే లేడని అందుచేత పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలు నచ్చి పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో అభివృద్ధి పనులు చేయగలడనే నమ్మకంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి జనసేన పార్టీలో చేరినట్లు గ డ్డం సతీష్ తెలిపారు ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు, మాజీ డిసిసిబి చైర్మన్ కరా టం రాంబాబు, దుగ్గిన శ్రీను, సంకు మధుబాబు, బిజెపి నాయకులు బొమ్మ బాబు,మేకల సత్య తేజ,కాకి ధర్మేంద్ర పాల్గొన్నారు.

# అన్నదాతలకు ఏటా రూ. 20 వేలు ఆర్ధిక సాయం : జూలకంటి బ్రహ్మారెడ్డి

## పలువురు వైసీపీ ని వీడి టీడీపీ లోకి చేరిక





జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 30, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం.అన్నదాతలకు సహాయం పేరిట ఏడాదికి 20వేల రూపాయలు ఎన్డీఏ ప్రభుత్వం సహాయం చేయడం జరుగుతుందని మాచర్ల నియోజకవర్గం ఎన్డీఏ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. మంగళవారం వెల్దుర్తి మండల కేంద్రంలోని బ్రహ్మారెడ్డి నివాసంలో వెల్దుర్తి గ్రామ మాజీ సర్పంచ్ కేశిరెడ్డి వెంకటరెడ్డి, కేశిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పులుసు రామిరెడ్డి వైసీపీని వీడి టిడిపిలో చేరారు. వీరితో పాటు గ్రామంలోని బి సి ఎస్ సి వర్గానికి చెందిన సుమారు 50 కుటుంబాల వారు టిడిపిలో చేరారు. వీరందరికీ బ్రహ్మారెడ్డి పార్టీ కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బ్రహ్మ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి టిడిపి తోనే సాధ్యమవుతుందని, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు ప్రతి ఒక్కరు టిడిపికి మద్దతు ఇవ్వాలని కోరారు.



## కారంపూడి లో నాల్గవ రోజు కొనసాగిన ఇంటింటికి జూలకంటి ప్రచార కార్యక్రమం

### పాల్గొన్న జూలకంటి బ్రహ్మారెడ్డి సతీమణి శోభారాణి మరియు టీడీపీ, జనసేన,బీజేపీ నాయకులు, కార్యకర్తలు



జనసముద్రంన్యూస్ ఏప్రిల్ 30, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం,కారంపూడి పట్టణం. పట్టణంలో 4వ రోజు ఆదినారాయణ కాలనీ లో జూలకంటి బ్రహ్మానందరెడ్డి సతీమణి శోభారాణి ఇంటింటికి జూలకంటి ప్రచారం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో భాగంగా శోభారాణి ఇంటింటికి తిరిగి టీడీపీ అధికారంలోకి రాగానే అమలు చేయబోయే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం, సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు,తల్లికి వందనం పథకం కింద బడిలో చేరిన పిల్లలు ఎంతమంది ఉన్నారో వారిలో ఒక్కొక్కరికి సంవత్సరానికి 15,000/- ఇవ్వడం లాంటి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## మాచర్ల పట్టణంలో ఘనంగా జరిగిన కంభంపాటి అనిల్ కుమార్ పుట్టినరోజు వేడుకలు

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 30, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల టౌన్. మాచర్ల టౌన్ లో మంగళవారం టీడీపీ నాయకులు కంభంపాటి అనిల్ కుమార్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ పుట్టినరోజు సందర్భంగా మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు కేక్ కటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కేక్ కటింగ్ కార్యక్రమంలో మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు వారి టీం మరియు మాచర్ల పట్టణ ప్రధాన కార్యదర్శి బండ్ల శ్రీను, టీడీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## పెనగలూరు మండలంలో అడుగుపెట్టిన... ఎన్డీఏ కూటమి "ముక్కవారి సైన్యం"

### మా కూటమికి వెలుగు ఎక్కువ....! మా సైన్యం కు ధైర్యం ఎక్కువ...! మా ధైర్యమే రేపటి గెలుపుకు నాంది

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ ఏప్రిల్ 30 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోపెనగలూరు మండలం, కొండూరు పంచాయితీ సిరివరం గ్రామం, సిరి వరం ఎస్టి కాలనీలో, డోర్ టు డోర్ ప్రచారం లో భాగంగా ఎన్డీఏ కూటమి ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు వివరించి గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేసి కూటమి అభ్యర్థి అరవ శ్రీధర్ ని మరియు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించాలని కోరిన నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జి , ముక్కా రూపానంద రెడ్డి వారి సతీమణి అన్నపూర్ణాదేవి వరలక్ష్మీ వారు మరియు కోడలు రిషిక రెడ్డి కుటుంబ సభ్యులు మరియు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి అరవ శ్రీధర్ , పెనమలూరు మండలం తెలుగుదేశం నాయకుడు ధనంజయ నాయుడు ఆధ్వర్యంలో కనివిని ఎరగని రీతిలో ప్రచారం సాగిందిఈ కార్యక్రమంలో, పెనగలూరు, మండల కూటమి అభ్యర్థులు బిజెపి ,తెలుగుదేశం, జనసేన, ముఖ్య నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు రాజకీయ విశ్లేషకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ముదిరాజ్ ల సంక్షేమానికి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం పెద్దపీట: అనిల్ కుమార్ యాదవ్

### అనిల్ కుమార్ యాదవ్ సమక్షంలో 50 ముదిరాజ్ కుటుంబాలు టిడిపిని వీడి వైఎస్ఆర్సిపిలో చేరిక





జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 30, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముదిరాజుల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారధ్యంలోని వైఎస్ఆర్సిపి ప్రభుత్వం పెద్దపీట వేసిందని వైఎస్ఆర్సిపి నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి పోలుబోయిన అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ విప్ మాచర్ల శాసనసభ్యులు, మాచర్ల వైఎస్ఆర్సిపి అసెంబ్లీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు పిన్నెల్లి వెంకటరామిరెడ్డిలు అన్నారు. మాచర్ల పట్టణానికి చెందిన తాపీ వర్కర్స్ యూనియన్ మాచర్ల నియోజకవర్గ అధ్యక్షులు, నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు టిడిపి నాయకుడు గాజుల చెన్నయ్య టిడిపి పార్టీని వీడి అనిల్ కుమార్ యాదవ్, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సమక్షంలో మంగళవారం వైఎస్ఆర్సిపిలో చేరారు. ఆయనతోపాటు మరో 50 ముదిరాజ్ కుటుంబాలు టిడిపిని వీడి వైఎస్ఆర్సీపీలో చేరాయి. ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్, మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల ఆర్థిక అభివృద్ధికి సీఎం జగన్మోహన్ రెడ్డి ఎంతో కృషి చేశారని, బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లోనే కాకుండా, నామినేటెడ్ పోస్టుల్లో కూడా 60% సీట్లు ఇచ్చి వారిని రాజకీయంగా ఆర్థికంగా ప్రోత్సహించిన నేత జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ముదిరాజ్ ఆడపడుచు విడుదల రజనీకి వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా అవకాశం కల్పించిన ఏకైక పార్టీ వైఎస్ఆర్సిపి అని తెలిపారు. అలాగే దేశంలో ఏ రాజకీయ పార్టీ ఇవ్వనన్ని ఎంపీ ఎమ్మెల్యే స్థానాలు వారికి కేటాయించి వారికి సముచిత స్థానం కల్పించారన్నారు. ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గంలో కోటి రూపాయలు విలువ కలిగిన 15 సెంట్లు స్థలాన్ని ముదిరాజుల కళ్యాణ మండపానికి కేటాయించడమే కాకుండా 25 లక్షలు నిధులు అందిస్తామని మాట ఇచ్చారన్నారు. అలాగే రానున్న రోజుల్లో మున్సిపల్ ఎన్నికల్లో వారికి సుమిచితస్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ కమిటీ సభ్యులను నియమించి రాష్ట్రంలో వారి ఆర్థిక స్థితిగతులను అధ్యయం చేసేందుకు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన నేత జగన్ మోహన్ రెడ్డి అని చెప్పారు. ఈ సందర్భంగా గాజుల చెన్నయ్య ముదిరాజ్ తో పాటు 50 కుటుంబాల వారు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కొమ్మారెడ్డి చలమారెడ్డి, రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ కొర్నె నారాయణ ముదిరాజ్, వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి మరుమాముల శ్రీనివాస శర్మ, మున్సిపల్ మాజీ చైర్మన్ లు కామనబోయిన కోటయ్య యాదవ్, బోయ రఘురామిరెడ్డి, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కోశాధికారి బాలబోయిన పాపారావు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ తాళ్ల కొండలు ముదిరాజ్, రెబ్బలపల్లి సాయి మార్కండేయ ముదిరాజ్, కాశిబోయిన ఆంజనేయులు, బొడ్డు నరసింహారావు, బండారు కొండ, చెన్నయ్య, బొమ్మర బోయిన లక్ష్మీనారాయణ, నక్క యుగంధర్, పి. లింగయ్య , బి సుధాకర్ రెడ్డి, శీలం మల్లారెడ్డి, బొడ్డు చెంచు రెడ్డి, లింగిరెడ్డి అంకిరెడ్డి, మున్నా మురళి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ గెలుపు కోసం కృషి చేయాలి.చంద్రబాబు

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రికార్డర్ ఏప్రిల్ 30ఈ రోజు ప్రచారంలో భాగంగా దెందులూరు సభలో పాల్గొన్న చంద్రబాబు నాయుడు,దెందులూరు ఎన్. టి.ఆర్.విగ్రహం సెంటర్ వద్ద జరిగిన బహిరంగ సభలో చంద్రబాబు అక్కడ ఉన్న వంగవీటి రాదా ని ఉద్దేశించి స్వార్థం లేని మనిషి,తండ్రి పేరు అడ్డం పెట్టుకోకుండా స్వశక్తితో ఎదుగుతున్న రాధను తెలుగుదేశం పార్టీ గుర్తించిందని రానున్న రోజుల్లో ఆయనకు తగిన గురింపు తెలుగుదేశం పార్టి ఇస్తుందని మాట్లాడారు.అనంతరం దెందులురూ ఉమ్మడి అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ పెరు పలకగానే అక్కడ ఉన్న ప్రజలు కేరింతలు కొట్టడం చూసి చంద్రబాబు ఈలలు తక్కువ వేసి పనులు ఎక్కువ చెయ్యమని ,ఈలలను వోట్లుగా మలచి ప్రభాకర్ ను గెలిపించాలని, అలాగే కార్యకర్తలు ఎవరు కేసులు పెడుతున్నారని భయపడవద్దని,మన ప్రభుత్వం వచ్చిన తర్వాత నేను చూసుకొంటానాన్ని కార్యకర్తలకు హామీ ఇవ్వడంతో కార్యకర్తలు కేరింతలు కొట్టారు.ఏలూరు పార్లమెంట్ అభ్యర్థిగా పుట్ట మహేష్ యాదవ్ ను,దెందులూరు అసెంబ్లీ అభ్యర్థిగా చింతమనేని ప్రభాకర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన మాట్లాడారు.కార్యక్రమంలో అసెంబ్లీ ఇంచార్జి లు ,వంగవీటి రాదా,పుట్ట మహేష్ యాదవ్,చింతమనేని ప్రభాకర్ మరియు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.





## బీఎస్పీ దెందులూరు అభ్యర్థి నేతల రమేష్ బాబు ప్రచారం

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 30 ఈరోజు ది 30-04 -2024 ఉదయం 10 గంటలకు దెందులూరు నియోజకవర్గం లోని పాలగూడెం (మల్కాపురం) కొవ్వలి , దోసపాడు గ్రామాలలో పర్యటించి బహుజన్ సమాజ్ పార్టీ ఎన్నికల గుర్తు అయిన ఏనుగు గుర్తుపై ఓట్లు వేసిదెందులూరు ఎంఎల్ఏ గా నేతల రమేష్ బాబు ను గెలిపించమని కోరుతూ విస్తృత ప్రచారం చేయడం జరిగినది ఈ సందర్భంగా ఎంఎల్ఏ అభ్యర్థి నేతల రమేష్ బాబు మాట్లాడుతూ దెందులూరు నియోజకవర్గం లోని బీసీ ఎస్సీ ఎస్టీ క్రైస్తవ ముస్లీం మైనార్టీలందరూ ఐక్యంగా ఏనుగు గుర్తుకే ఓట్లు వేసి బహుజన్ సమాజ్ పార్టీ బీఎస్పీ ని గెలిపించాలని కోరారు ఈ ప్రచార కార్యక్రమంలో దాసి వెంకటేశ్వర్లు భూపతి అప్పారావు, రాజు , రాజేష్ తదితరులు పాల్గొన్నారు



## రేపు 1.5.2024 నా ఏలూరు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటన స్థలాన్ని పర్యటిస్తున్న ఎస్పీ మరియు ఏఎస్పి

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ఏప్రిల్ 30 ది 01.05.2024 వ తేదీ నాడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గౌరవ శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ఏలూరు జిల్లా పర్యటన నేపథ్యంలో పర్యటన జరిగే ప్రదేశాలను ఇతర అధికారులతో పరిశీలన చేసిన ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీమతి మేరీ ప్రశాంతి ఐపీఎస్ వారుఈ సందర్భంగా ముఖ్యమంత్రి వర్యులు హెలికాప్టర్ దిగడానికి సి ఆర్ ఆర్ రెడ్డి కళాశాల నందు ఏర్పాటు చేసిన హెలిపాడ్ ప్రదేశాన్ని పరిశీలన చేసి, ముఖ్యమంత్రి వర్యులు పర్యటన చేసే ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలన చేసి భద్రతాపరమైనటు వంటి అంశాలలో అధికారులకు తగిన సూచనలు సలహాలు మరియు ఆదేశాలు ఇచ్చినారుజిల్లా ఎస్పీ తో పాటు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ శ్రీమతి జి స్వరూపా రాణి ఎస్.బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వరరావు ఏఆర్ ఆర్ఐ పవన్ కుమార్ పాల్గొన్నారు.

## ఎన్డీయే కూటమి మ్యానిఫెస్టోతో అగ్రగామిగా ఆంధ్ర ప్రదేశ్ : జూలకంటి



జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 30, పల్నాడు జిల్లా, మాచర్ల.ఎన్డీఏ కూటమి మేనిఫెస్టోలో పొంది పరచిన అంశాలతో ఆంధ్రప్రదేశ్ అగ్ర పదంలోకి దూసుకుపోనుందని ఎన్డీఏ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. మంగళవారం ఎన్డీఏ ఆధ్వర్యంలో ఆవిష్కరించిన కూటమి మేనిఫెస్టో పై బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ప్రజా గళం పేరుతో రూపొందించిన మేనిఫెస్టో ప్రజల కలలను సాకారం చేయనుందని అన్నారు. యువత సంక్షేమం పేరుతో మెగా డీఎస్సీ జాబ్ క్యాలెండర్ యువత కలలను సాకారం చేయనుందని అన్నారు. బీసీ డిక్లరేషన్ పేరుతో బీసీ రక్షణ చట్టం బీసీ సబ్ ప్లాన్ ద్వారా వారికి కేటాయించిన నిధులు వాడి అభివృద్ధి సంక్షేమం కోసమే ఖర్చు చేయడం గతంలో ఏ ప్రభుత్వం ప్రకటించలేదన్నారు. అలాగే ముస్లిం మైనారిటీలకు ఎస్సీ, ఎస్టీ లకు 50 సంవత్సరాలకు సామాజిక పెన్షన్ సౌకర్యం కల్పించడం ఆయా వర్గాలలో ఉత్సాహాన్ని నింపిందన్నారు. వ్యవసాయ రంగానికి సంబంధించి ధరల స్థిరీకరణ నిధి, 9 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా, దళారుల దోపిడీని అరికట్టేందుకు ఏర్పాటు చేసే చట్టం, సెరికల్చర్ ఏర్పాటు, ప్రభుత్వ రంగంలో గిడ్డంగులు స్టోరేజ్ లో ఏర్పాటు చేయటం , సేంద్రీయ వ్యవసాయ పద్ధతులపై ప్రోత్సాహం వంటివి యువ రైతులలో వ్యవసాయంపై మక్కువ పెంచనుందని అన్నారు. మహిళా సంక్షేమం వడ్డీ లేని రుణాలు, ఆర్టిసి బస్సుల్లో మహిళలకు ఫ్రీ, దీపం పథకం క్రింద సంవత్సరానికి ఉచిత మూడు గ్యాస్ సిలిండర్లు ఇవేకాక ప్రజా సంక్షేమం రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి ప్రకటించిన అనేక ప్రోత్సాహకాలు ప్రజల మన్ననలు పొందేవిగా ఉన్నాయని బ్రహ్మారెడ్డి అన్నారు.



## వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏలూరు పర్యటన సందర్భంగా ఆళ్ల నాని పర్యవేక్షణ

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 30:-భారీ మెజారిటీ లక్ష్యం గా పని చెయ్యాలని, కష్టించి పని చేసే కార్యకర్తలను వై. ఎస్. ఆర్. కాంగ్రెస్ పార్టీలో గుర్తించి సముచిత స్థానంతో పార్టీ గౌరవిస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని అన్నారు. శ్రీరామ్ నగర్ క్యాంప్ కార్యాలయంలో పరసా శశిధర్ నాయకత్వంలో 49 డివిజన్ లో 50 మంది తెలుగుదేశం పార్టీ ని వీడి వైస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఆళ్ల నాని సమక్షంలో చేరారు. పార్టీ లో చేరిన వారిని పార్టీ ఖండువాలు కప్పి పార్టీ లోకి సాధారంగా ఆహ్వానించి గెలుపే లక్ష్యం గా పని చెయ్యాలని, పనిచేసే వారికీ గుర్తింపు ఉంటుందని ఆళ్ల నాని అన్నారు. ఈ కార్యక్రమం లో చౌటపల్లి సుధాకర్, చౌటపల్లి శివ, కటారి నవీన్, కొత్తపల్లి వెంకటరావు, పరిసిపోగు జాన్, దుర్గారావు, మనోజ్ కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం మే నెల 1వ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏలూరు పర్యటన సందర్భంగా పార్టీ పెద్దలతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించారు.



## మల్లికార్జున రావు ఏఎస్ఐ గా పదవి విరమణ చేయడం చాలా ఆనందకర. ఎస్పీ మేరీ ప్రశాంతి వెల్లడి

జనసముద్రంలో న్యూస్ జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 30 పి మల్లికార్జునరావు ఏఎస్ఐ 4041 సుదీర్ఘకాలం పోలీస్ శాఖకు సేవలందించి ఆరోగ్యకరంగా పదవీ విరమణ చెందటం ఆనందం గా ఉంది జిల్లా ఎస్పీ శ్రీమతి ది మేరీ ప్రశాంతి ఐపీఎస్ వెల్లడి పోలీస్ శాఖకు మీరు అందించిన సేవలు చిరస్మరణీయం, అనిర్వచనీయం అని అయిన నిర్వహించిన ఉద్యోగ వివరాలు :పి.మల్లిహార్జునరావు, ర్యాంక్ :ASI-4041 సేవ లోకి ప్రవేశించిన తేదీ :15.04.1989 గా 09.01.2013 HC గా26.11.2021 ASI తండ్రి పేరు :శంకరయ్యతల్లి పేరు: పుల్లమ్మభార్య పేరు: పురం బసవ కుమారినేటివ్ ప్లేస్ : పోలిశెట్టి పాడు ఎన్టీఆర్ జిల్లాఉద్యోగి పిల్లలు:పి. విజయ కృష్ణ (ప్రైవేట్ ఉద్యోగం)పి.లక్ష్మి శిరీష(వివాహం)పోస్టింగ్స్: నూజివీడుజిఎన్టీఆర్ జిల్లాగుడివాడ 2 టౌన్ పై. యస్ హనుమాన్ జంక్షన్విజిలెన్స్ మరియు ముసునూరు నూజివీడు టౌన్ బహుమతులు 8 నగదు బహుమతులు 8 ఉద్యోగ నిర్వహణలో వారు సాధించిన విజయాలు అని, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, కుటుంబ సభ్యుల సంతోషాల నడుమ శేష జీవితాన్ని ఆనందంగా గడపాలి పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం పాటు విధులు నిర్వర్తించి, ఎన్నో సమస్యలను ఎదురొడ్డి, కష్ట నష్టాలు కోర్చి ఆరోగ్యంగా, ఆనందంగా పదవీ విరమణ చెందటం అదృష్టమని, అలా ఆనందంగా, ఆరోగ్యంగా పదవి విరమణ చేస్తున్న మీకు ఏలూరు జిల్లా పోలీస్ శాఖ తరపున ప్రత్యేక శుభాకాంక్షలని జిల్లా ఎస్పీ శ్రీమతి డి మేరీ ప్రశాంతి ఐపీఎస్ తెలిపారు. ఈరోజు జిల్లా పోలీస్ శాఖ లో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తూ పదవి విరమణ చెందిన ఏఎస్ఐ, పి. మల్లికార్జునరావు 4041 జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు జిల్లా ఎస్పీ అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీమతి జి.స్వరూప రాణి తో కలిసి ఘనంగా సత్కరించి, వారి సేవలను కొనియాడి పూలదండలు దుస్సాలువా తో సత్కరించి, జ్ఞాపికను అందజేసి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో పోలీస్ వెల్ఫేర్ అర్.ఐ పవన్ కుమార్ పోలీస్ ప్రెసిడెంట్ నాగేశ్వర రావు, మల్లికార్జున రావు యొక్క కుటుంబ సభ్యులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గెలిపిస్తే అభివృది చేస్తా:- తొర్లపాటి



జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 30 చింతలపూడి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోనికి , తీసుకుపోతానని ఈ భూమి ఆకాశం సాక్షిగా నేను ,అను స్వతంత్ర అభ్యర్థి ....మీ ఆత్మీయుడను తొర్లపాటి శ్రీనివాసరావును ప్రతిజ్ఞ చేస్తున్న... సుమారు ఎస్సీ రిజర్వ్ నియోజకవర్గం గా, రూపాంతరం చెందిన రోజు నుండి ఇప్పటివరకు చింతలపూడి నియోజకవర్గ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడ లాగానే ఉంది ....నల్లేరు మీద నత్త నడక మాదిరిగానే కనిపిస్తుంది..... ఎలక్షన్ ముందు అభ్యర్థులు ఓట్లడానికి వాటర్ దేవుళ్ళ దగ్గరికి రావడమే ......గెలిచిన తర్వాత ఓట్లేసినటువంటి ఆ మహానుభావులు ఎమ్మెల్యే ఆఫీసులు చుట్టూ కాళ్లు అరిగేదాకా తిరగడమే, ఈ ట్రెండ్ ని మారుద్దాం ఒక్క ఫోన్ చేస్తే మీ ముందు నేనుంటా మీ సమస్యను నా సమస్యగా భుజాన వేసుకుంటా ప్రతి ఓటరు మహాశయ ఎక్కడ ఉంటే అక్కడే నా ఆఫీసు గెలిచిన ఎమ్మెల్యేగా నేను విశ్రవీగను నా ఓటరు మహాసేయకు సర్వీసు చేయటానికి నిత్యము తహతహలాడుతూ...చింతలపూడి నియోజకవర్గం అభివృద్ధి ఏ రకంగా చేయాలో ప్రజల్లో మమేకమై మీ వాడిగా నేను ముందుంటానని ప్రతిజ్ఞ చేస్తున్న ప్రతి ఓటరు మహాశయ ఆలోచించాలి స్వతంత్ర అభ్యర్థిగా ఉన్న నన్ను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి నన్ను పంపిస్తారని ఆశిస్తూన్నా అని ప్రముఖ లాయర్ తొర్ల పాటి శ్రీనివాసరావు చింతలపూడి నియోజకవర్గ ఇండిపెండెంట్ అభ్యర్థి కొనియాడారు.



## పోలవరంలో పవన్ కళ్యాణ్ ప్రభంజనం.. చిర్రి బాలరాజు గెలుపు ఖాయం

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, ఈ.మనోహర్, ఏప్రియల్ 30 , ఏలూరు జిల్లా , కొయ్యాలగూడెం మండలం, కొయ్యలగూడెం గ్రామంలో జనసేనానికి అపూర్వ స్వాగతం.. వేలాదిగా తరలివచ్చిన జనంపోలవరం అసెంబ్లీ నియోజకవర్గ జనసేన-టీడీపీ-బీజేపీ ఉమ్మడి అభ్యర్థి చిర్రి బాలరాజు గారిని గెలిపించాలని కోరుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మంగళవారం నాడు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. హెలికాప్టర్ ద్వారా కొయ్యలగూడెం పట్టణంలో ల్యాండైన పవన్ కళ్యాణ్ గారు.. వేలాది మంది ప్రజలతో కలిసి ర్యాలీగా సభాస్థలికి చేరుకున్నారు. వైసీపీ జగన్ రాక్షస పాలనకు చరమగీతం పాడుదామని, ఏపీలో ఎన్డీఏ కూటమిని గెలిపించుకుందామని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. పోలవరం నిర్వాసితులకు నూరు శాతం న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు, జనసేన పార్టీ శ్రేణులు , బిజెపి పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## 10వ వార్డు లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సతీమణి రమా



జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 30, పల్నాడు జిల్లా, మాచెర్ల నియోజకవర్గం, మాచర్ల టౌన్. మాచర్ల పట్టణంలోని 10వ వార్డులో పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు, మాచర్ల నియోజకవర్గం వై. యస్. ఆర్. సి. పి అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సతీమణి పిన్నెల్లి రమా వార్డులో ప్రతి ఇంటికి వెళ్లి సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో జరిగిన సంక్షేమం మరియు అభివృద్ధిని గురించి వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏలూరు జనాదరణ మధ్య బడేటి చంటి ప్రచారం



జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 30 టిడిపి, జనసేన, బీజేపి కూటమి గెలుపు రాష్ట్ర భవిష్యత్తుకు గొప్ప మలుపు కానుందని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గం కూటమి ఉమ్మడి అభ్యర్ధి బడేటి చంటి పేర్కొన్నారు. ఏలూరు అసెంబ్లీలో విజయం రాష్ట్ర చరిత్రలో మిగిలిపోయే విధంగా కూటమికి భారీ మెజార్టీనిచ్చేందుకు ప్రతిఒక్కరూ సిద్దంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. గత ఓటమి వైరస్‌కు రానున్న ఎన్నికల్లో గెలుపు వ్యాక్సిన్ వేసేందుకు ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో టిడిపి శోధించి, సాధించిన దివ్యౌషధం ప్రజా సంకల్పయాత్ర.. ఈ కార్యక్రమం ప్రజలపై తీవ్ర ప్రభావమే చూపుతోంది. ఆలోచనాత్మకంగా కొనసాగుతోంది. ఇప్పటికే ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి కూటమి చేయనున్న పథకాలను బలంగా తీసుకువెళ్ళడంతో పాటూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేలా ప్రజామద్దతును కూడగట్టేందుకు ఉపయుక్తమవుతోంది. ఇదే స్ఫూర్తితో తాజాగా ఏలూరు 10వ డివిజన్ జంగావారి వీధి, తూతావారి వీధి, నల్లమందు సందు ప్రాంతాల్లో నిర్వహించిన ప్రజా సంకల్పయాత్ర కార్యక్రమంలో కూటమి ఉమ్మడి అభ్యర్థి బడేటి చంటి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, ప్రజలు, మహిళలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. హారతులు పట్టారు. పూలజల్లులు కురిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం బడేటి చంటి ప్రజల వద్దకు నేరుగా వెళ్ళి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరిన అనంతరం అమలుచేయనున్న పథకాల కరపత్రాలను ప్రజలకు అందించి, ఆయా పథకాలపై వారిలో చైతన్యం కల్పిస్తూ వచ్చారు. కూటమిని గెలిపించాల్సిన ఆవశ్యకతను వివరించి, భవిష్యత్తుపై భరోసా కల్పించారు. ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ సైకిల్ రావాలి - సమాజం మారాలి అనే నినాదంతో ప్రజలే తమకు స్వచ్ఛందంగా సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నారన్నారు. ఇదే స్ఫూర్తిమంత్రంతో రానున్న ఎన్నికల్లో కూటమికి 10 శాతం ఓటింగ్ పెరుగుతోందని ఆయన జోశ్యం చెప్పారు. ఏలూరు అసెంబ్లీలో ప్రజలిచ్చే తీర్పు ఆంధ్రప్రదేశ్ చరిత్రలో మిగిలిపోయే విధంగా ఉండబోతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇందుకు ప్రజల్లో వచ్చిన చైతన్యమే కారణమవ్వనుందని బడేటి చంటి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎం ఆర్ డి బలరా%శీ%,కొట్టు మనోజ్, క్లస్టర్ ఇంచార్జ్ మారం అను , డివిజన్ ఇంచార్జ్ బొచ్చు మురళీకృష్ణ, మోహన్ బోస్లే, దువ్వూరి కృష్ణమూర్తి, పారాబత్తిన సాయి,తూత శ్రీను, ఆంధ్ర శ్రీశైలం,బిజెపి నాయకులు నాగం శివ మరియు టీడీపీ జనసేన బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాయీ బ్రాహ్మణులు తెలుగుదేశం పార్టీ వైపు : మద్దిరాల గంగాధర్

### జగన్ రెడ్డి వచ్చాక నాయీ బ్రాహ్మణులను రోడ్డున పడేశారు



జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 30, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల,దుర్గి మండలం. మాచర్ల నియోజకవర్గం ,దుర్గి మండలం ముటుకూరు గ్రామంలో టీడీపీని గెలిపించుకుందాం..నాయీ బ్రాహ్మణుల జీవితాల్లో వెలుగు నింపుదామని తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ అన్నారు. బీసీ డిక్లరేషన్, నాయీ బ్రాహ్మణుల హామీలతో కూడిన కరపత్రాన్ని మద్దిరాల గంగాధర్ ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గంలో అన్ని సెలూన్ షాపులకి నాయి బ్రాహ్మణ కుటుంబాలకి కరపత్రాలను అందించడం చేయాలని ఆయన అన్నారు. నాయీ బ్రాహ్మణుల అభివృద్ధి, సంక్షేమం కోసం తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేసింది. అని ఆయన అన్నారు .నరసరావుపేట పార్లమెంటు తెలుగుదేశ పార్టీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు , మాచర్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి ని నాయి బ్రాహ్మణలు అందరూ అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలని తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ అన్నారులి. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఫెడరేషన్ల ద్వారా స్వయం ఉపాధికి గ్రూపు రుణాలు, కార్పొరేషన్లతో రుణాలిచ్చింది. ఆదరణ పథకంలో భాగంగా సెలూన్ల ఏర్పాటుకు పరికరాలిచ్చింది. బ్యుటీషియన్ కోర్సుల్లో శిక్షణ ఇచ్చి, బ్యూటీ పార్లర్ల ఏర్పాటుకు తోడ్పాటు అందించింది. అని ఆయన అన్నారు. కావున ప్రతి ఒక్క నాయీ బ్రాహ్మణ సోదరుడు కూడా తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవడానికి శ్రమించాలన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రాభివృద్ధి, మన బడుగు బలహీన వర్గాలకు బ్రతుకు సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఈ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం హయాంలో నాయీ బ్రాహ్మణులపై దాడులు, దౌర్జన్యాలు తప్ప ఒరిగిందేమీ లేదు అని ఆయన అన్నారు. జనాభా దమాషా ప్రకారం కార్పొరేషన్లకు నిధులు, కార్పొరేట్ సంస్థల స్థాయిలో సెలూన్ల ఏర్పాటు, ఉచిత విద్యుత్, దేవాలయాల్లో పని చేసే వాయిద్య కారులు, వృత్తిదారులకు ఉద్యోగ భద్రత, తలనీలాల వేలం పాటలో అవకాశాలు, అన్ని జిల్లా కేంద్రాల్లో బ్యుటీషియన్ కోర్సు, సంగీత కాలేజీల ఏర్పాటు, దేవాలయాల్లో సంప్రదాయ మంగళ వాయిద్యకారుల నియామకం, పోలీస్ బార్బర్, హాస్పిటల్ బార్బర్ నియామకం కోసం ఇచ్చిన జీవో నెం.26 అమలు, పంచాయతీ, మున్సిపల్ కాంప్లెక్సుల్లో షాపులు కేటాయింపు వంటి హామీలను జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు ఆమోదించారు. వాటిని తూచ తప్పకుండా అమలు చేసి తీరుతాం. ప్రతి బీసీకి తోడుగా నిలిచి వారిని అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ కార్యక్రమంలో మాచర్ల హనుమంతరావు, మాచర్ల నాగేశ్వరరావు, కొల్లిపాక వెంకటేష్, దుబ్బాకల నాగేశ్వరరావు, మర్రిపల్లి నరేంద్ర, మరిపల్లి రవితేజ, మద్దిరాల నాగరాజు, దుబ్బాకుల అచ్చయ్య (ముటుకూరు) తదితర నాయీ బ్రాహ్మణ సంఘ నాయకులు , నాయీబ్రాహ్మణులు పాల్గొన్నారు.

# సీనియర్ వైసిపి నాయకుడు దాసరి రమేష్ పార్టీకి రాజీనామా



గోకవరం. జన సముద్రం న్యూస్ ఏప్రిల్ బీ30 గోకవరం మండలానికి చెందిన సీనియర్ వైఎస్ఆర్సిపి నాయకుడు మండల సచివాలయ కన్వీనర్ దాసరి రమేష్ మంగళవారం వైఎస్ఆర్సిపి కి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. మంగళవారం గోకవరంలో ఆయన స్వగృహంలో దాసరి రమేష్ విలేకరులతో మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి విధి విధానాల నచ్చకనే తాను పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఎవరైనా సర్ది చెప్పడానికి ప్రయత్నిస్తే వారి మాటలను స్థానిక నాయకులు పట్టించుకోవడం లేదు అన్నారు. తోట నరసింహం కు జగ్గంపేట వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే టికెట్ వచ్చిన తర్వాత వైఎస్ఆర్సిపి లోకి కొత్తగా ఒక నాయకుడు కూడా పార్టీలో చేరలేదు అన్నారు. అదే తెలుగుదేశంలోకి ప్రతిరోజు వందలాదిమంది ప్రజలు టీడీపి లోకి జాయిన్ అవుతున్నారన్నారు. కొత్తగా నాయకులను వైఎస్ఆర్సిపి లోకి సభ్యత్వం తీసుకోవడానికి ప్రయత్నిస్తే తోట నరసింహానికి చెప్పి ఆ ప్రయత్నాలను స్థానిక నాయకులు అక్కడే తుంచి వేస్తున్నానన్నారు. వైఎస్ఆర్సిపి అధిష్టానం తమ మాట పట్టించుకోవడంలేదని తమ ఏం చెప్పినా పక్కన పెడుతున్నారని అధిష్టానం వర్గం తమ వైఖరిని మార్చుకోకపోతే రానున్న కాలంలో వైఎస్ఆర్ సీపీకి తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. ఇప్పటికైనా సరే వైఎస్ఆర్సిపి అధిష్టానం తమ మాటను లెక్క చేసి వైఎస్ఆర్సిపి అభివృద్ధికి కృషి చేసేలాగైతే తాము వైఎస్ఆర్సిపి రాజీనామాను ఉపసంహరించుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు చింతల అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి ముఖ్యమంత్రి జగన్ కే పట్టం కట్టబోతున్న ప్రజలు

### జగ్గంపేట నియోజవర్గంలో హై స్పీడ్ లో ఫ్యాను గాలి వియ్యబోతోంది

### ఎన్నికల ప్రచార కార్యక్రమంలో తోట నరసింహం కుమార్తె తోట ప్రసున్న, కోడలు తోట శ్రీనిధి



గోకవరం జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 30. ఎన్నికల ప్రచారంలో భాగంగా గోకవరం మండలంలోని అచ్చయ్యపేట, హై స్కూల్ వీధి, కుమ్మరిపేట, కోరాడ వారి వీధి, వాకాడ వారి వీధి, తుమ్మల వారి వీధి, రామాలయం వీధిలో తోట నరసింహం కుమార్తె ప్రసున్న, కోడలు తోట శ్రీనిధి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూఇచ్చిన వాగ్దానాలను తూచా తప్పకుండా అమలు చేసి రాష్ట్రంలో నవరత్న పథకాల ద్వారా అభివృద్ధి చేసిన జగన్మోహన్ రెడ్డికి ప్రజలు మరోసారి పట్టం కట్టేందుకు సిద్ధం అవుతున్నారని వారు అన్నారు.రాజకీయ పార్టీలు మేనిఫెస్టోను విలువలతో అమలు చేయాలని అన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మేనిఫెస్టో హిందువులు భగవద్గీత లాగా, క్రైస్తవులు బైబిల్ ల్లా, ముస్లింలు ఖురాన్ లాగా ఎలాగైతే భావిస్తారో అలా మేనిఫెస్టోను తూచా తప్పకుండా అమలు చేశారని అన్నారు. 2014 ఎన్నికలలో చంద్రబాబు నాయుడు రుణమాఫీ చేస్తానని నిరుద్యోగ భృతి ఇస్తానని,ప్రతి ఒక్కరి రుణాలు మాఫీ చేస్తానని వారికి ఇల్లు కట్టిస్తానని 650 వాగ్దానాలు ఇచ్చి ఏ ఒక్కటి అమలు చేయలేదని అన్నారు. అప్పటి ప్రభుత్వం ముఖ్యమంత్రి నుంచి క్రింద స్థాయి కార్యకర్త వరకు దొరికిన మేర దోచుకున్నారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అర్హులైన వారికి ఇంటి వద్దకే నేరుగా వారికి ఖాతాలో సంక్షేమ పథకాలు అమలు చేశారని వివరించారు. అవినీతి రహిత పాలన అందించి సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేసిన ముఖ్యమంత్రి మరోసారి మంచి మేనిఫెస్టోను విడుదల చేశారని అన్నారు. మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో హై స్పీడ్ లో ఫ్యాన్ గాలి వీస్తుందని మరోసారి అధికారంలోకి రాబోతున్నాయని ఆమె ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కంభంపాటి అనిల్ కుమార్ కి కేక్ తినిపించిన మంగమ్మ



**జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 30, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల టౌన్.మాచర్ల పట్టణ టిడిపి నాయకులు కంభంపాటి అనిల్ కుమార్ పుట్టినరోజు వేడుక మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో 10వ వార్డు మహిళా అధ్యక్షురాలు మట్టా మంగమ్మ హాజరై అనిల్ కుమార్ కి కేక్ తినిపించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 63వ బూత్ ఇంచార్జ్ ఎస్కే జానీ భాష మరియు పలువురు టీడీపీ, జనసేన,నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.**

## మూడు 10/10 జిపిఏ లను సాధించిన రాఘవేంద్ర లిటిల్ హాన్స్ హైస్కూల్



జన్నారం జనసముద్రం న్యూస్: మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో గల రాఘవేంద్ర లిటిల్ హాన్స్ హైస్కూల్ కు చెందిన ఎదులాపురం అభినందన్ తేజ, కండ్లె కౌశిక్, బాదావత్ అఖిల్, అనే ముగ్గురు విద్యార్థులకు 2023-2024, పదవ తరగతి పరీక్షా ఫలితాలలో 10/10 జీపీఏ సాధించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ మొత్తం పదవ తరగతి లో 34 విద్యార్థులకు గాను ముగ్గురికి 10 జీపీఏ లతో పాటు 21 విద్యార్థులకు 9 జి పి ఎ, కు పైగా మార్కులు వచ్చాయని వంద శాతం ఉత్తీర్ణత సాధించామని అన్నారు విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర లిటిల్ హాన్స్ ఇంగ్లీషు మీడియం పాఠశాల చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్ , పాఠశాల కరస్పాండెంట్ ఎర్ర సంపత్ , ప్రిన్సిపాల్ ఎదులాపురం శ్రీనివాస్ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఉధృతంగా ప్రచారం నిర్వహించిన మండల నాయకులు

ఎల్కతుర్తి ఏప్రిల్ 30 జనసముద్రం న్యూస్ ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో ఈరోజు బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ గెలుపు కోసం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగినటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ బిఆర్ఎస్ పార్టీకి ఓటేసి వినోద్ కుమార్ గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించిన మండల నాయకులు ఈ కార్యక్రమం లో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పరిమితికి మించి లోడు? పట్టించుకోని అధికారులు?



జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 30, (పాపన్నపేట) పాపన్నపేట మండలపరిధిలోని రహదారులపై ఇష్టానుసారంగావరి ధాన్యం బస్తాలు పరిమితి మించి లోడు వేస్తున్నారు వాహనదారులు అధిక లోడుతో ఓవర్ స్పీడ్ తో రహదారిపై వాహనాల ను పరుగులు పెట్టిస్తున్నారు. పాపన్నపేట మండలం నుండి ఎల్లాపూర్ వెళుతున్న ఓ లారీ లో వరి ధాన్యం తరలిస్తున్నారు. అది ఓవర్ లోడు తో పాటు అందులో ఉన్న వరి ధాన్యం బస్తాలు వాహనం నుండి రెండువైపులా బయటకు వచ్చాయి. లారీ పరిమితికి మించి లోడు వేయడం వలన దాని యాక్సిల్. మరియు టైర్లు కృంగి వాహనం నడుస్తోంది. కనీసం నంబర్ ప్లేట్ కూడా ఈ వాహనం వెనుక లేదు. ప్రమాదవశాత్తు టైరు పగిలినా లేదా ఏదైనా ప్రమాదం సంభవించిన అదుపు చేయడం కష్టం. రోడ్డు పక్కనే నడిచే పాదచారులు, ద్విచక్ర వాహనదారులు ఇటువంటి వాహనాలు చూసినప్పుడు బెంబేలెత్తిపోతున్నారు. జరగరానిది జరిగితే దానికి బాధ్యులు ఎవరని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇటీవల కొంత మంది గాయాలపాలై ఆసుపత్రి పాలయ్యారు. ఇలాంటి ఘటనలు జరిగిన వాహన యజమానులు గాని డ్రైవర్లు గాని ఏమాత్రం లెక్క చేయడం లేదు. రవాణా శాఖ అధికారులు తనిఖీలు చేయకపోవడమే ఇలాంటి వాహనాలు అధిక లోడుతో రోడ్డుపైకి వస్తున్నాయని ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు ఇలాంటి వాహనాలు పై చర్యలు తీసుకొని ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చూడాలని వాహనదారులు ప్రజలు కోరుకుంటున్నారు.

## కవులు, రచయితలపై ఎబివిపి దాడి హేయమైన చర్య

### వామపక్ష విద్యార్థి, యువజన సంఘం ఎఐఎస్ఎఫ్ ఎఐవైఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు



లంకదాసరి కళ్యాణ్ కాకతీయ విశ్వవిద్యాలయంలో సెక్యూలర్ రైటర్స్ ఫోరం (సముహా) ఆధ్వర్యంలో కవులు,రచయితలు నిర్వహించిన రాష్ట్ర సదస్సును మతోన్మాద ఎబివిపి మూకలు అడ్డుకోవడం అప్రజాస్వామికం అని వామపక్ష విద్యార్థి,యువజన సంఘం ఎఐఎస్ఎఫ్ , ఎఐవైఎఫ్ మాజీ రాష్ట్ర నాయ కులు లంకదాసరి కళ్యాణ్ ఆగ్రహం వ్యక్తంచేశారు .కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీతలైన పసునూరి రవీందర్, మెర్సీ మార్గరేట్ మరియు ప్రొ. కాత్యాయిని విద్మహే ,రచయితలు నరేష్ కుమార్ సూఫీ,స్కైబాబ,భూపతి వెంకటేశ్వర్లు లను అసభ్య పదజాలంతో దూషిస్తూ వారి పై దాడి చేసిన ఎబివిపి మూకలను శిక్షించాలని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్యయుతంగా వర్సిటీ అనుమతులు తీసుకొని కాకతీయ యూనివర్సిటీలో సభను నిర్వహిస్తుండగా యూనివర్సిటీకి సంబంధంలేని వ్యక్తులు ,ఎబివిపి మూకలు సభ జరుగుతున్న హాల్ లోకి చొరబడి మైక్ విసిరేసి,బ్యానర్ చింపి గందరగోళం సృష్టించారన్నారు. పోలీసుల ఎదుటే సమూహ రాష్ట్ర కో కన్వీనర్ నరేష్ కుమార్ సూఫీ పై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు.కవులు రచయితలు,మేధావుల పై వరుస మూక దాడులు చేయడం పొరపాటు అయిందనీ,గతంలో కూడా ఇదే యూనివర్సిటీలో పోలీసు వాహనంలో ఉన్న బైరి నరేష్ పై ఇలాంటి వారు దాడి చేసిన ఘటనలు కూడా ఉన్నాయనీ తక్షణమే దాడి చేసిన వారిని శిక్షించాలనీ, యూనివర్సిటీలలో అకడమిక్ వాతావరణాన్ని కాపాడాలని ఉన్నత అధికారులను కోరారు.

## పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించినకస్తూరిబా విద్యార్థినిలు



ఎల్కతుర్తి ఏప్రిల్ 30 జన సముద్రం న్యూస్ హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని కస్తూరిబా విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించినందుకు విద్యార్థులకు కస్తూరిబా స్కూల్ ప్రిన్సిపాల్ అభినందించారు తమ పాఠశాలలో 52 మందికి 48 మంది పాసయ్యారని మంచి ఉత్తీర్ణత సాధించారని తెలిపారు పిల్లలు ఎక్కడ ఉన్న మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశీర్వదించారు పదికి పది సాధించిన విద్యార్థులను అభినందించారు విద్యార్థులందరూ మాట్లాడుతూ మా ప్రిన్సిపాల్ అనిత దేవికి మా టీచర్ల బృందానికి ఎప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు మా తర్వాత వచ్చే విద్యార్థులు కూడా స్కూలుకు పేరు తీసుకురావాలని కోరారు

# మాదిగల ఓటు అడిగే హక్కు బిజేపి కి లేదు

జనసముద్రం బెల్లంపల్లి నియోజకవర్గం దాసరి శ్రీనివాస్ ఏప్రిల్ 30,తాము అధికారంలోకి వస్తే వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని మాట ఇచ్చి పదేండ్లు దాటినా వర్గీకరణ చేయని భారతీయ జనతా పార్టీకి మాదిగల ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ మాదిగ విమర్శించారు.మంగళవారం నాడు బెల్లంపల్లి నియోజకవర్గం తాండూర్ మండలం లో జరిగిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూబిజెపి పార్టీ వర్గీకరణ విషయంలో అనేకసార్లు మాట ఇచ్చి తప్పిందని 2014 కంటె ముందు వంద రోజుల్లో వర్గీకరణ అని ఆ పార్టీ నేతలు చెప్పారని గతంలో వెంకయ్య నాయుడు కేంద్రమంత్రి హోదాలో మాదిగల మీటింగ్ లో పాల్గొని హామీ ఇచ్చారని తర్వాత కిషన్ రెడ్డి కేంద్ర మంత్రి గా అనేకసార్లు హామీ ఇచ్చారని ఆ హామీలన్నీ మాటలకే పరిమితమయ్యాయి తప్ప చేతల రూపం దాల్చలేదని అన్నారు.మొన్నటి అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రదాని నరేంద్ర మోడి హామీ ఇస్తే వర్గీకరణ అవుతుందని ఆశ పడ్డామని ఎన్నికల తరువాత పార్లమెంటు లో వర్గీకరణ బిల్లు పెట్టకుండా మోసం చేసారని ఇన్నిసార్లు మాదిగలను మాటలతో మభ్యపెడుతున్న బాజాపాకు మాదిగలు, మరియు మాదిగ ఉప కులాలు ఎవరూకూడా ఓటు వేయద్దని కోరుతున్నామన్నారు. గడ్డం వంశీకృష్ణ కే ఓటేసి మన హక్కులను సాధ్దించు కుందామన్నారు. మాదిగలకు మాదిగ భవనాల ఏర్పాటు జరగాలన్నా మందమర్రి లెదర్ పార్కు పున ప్రారంభమై మాదిగ యువతకు ఉద్యోగాలు రావాలన్నా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ని గెలిపించుకోవాల్సిన భాద్యత మనపై ఉన్నదని తెలియజేస్తున్నా మన్నారు. గడ్డం వంశీ యువనాయకుడు మంచి విజనరీ




ఉన్న నాయకుడని, మాదిగలకు న్యాయం చేసే విషయంలో బెల్లంపల్లి, చెన్నూర్ శాసనసభ్యులు గడ్డం వినోద్ , వివేక్ వెంకటస్వామి కట్టుబడి ఉన్నారని ప్రతి మాదిగ ఈసారి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు: కుశ్నపల్లి నారాయణ మాదిగ, వడ్లూరి శ్రీనివాస్ మాదిగ, జిల్లా అధ్యక్షులు : కదారి రమేష్ మాదిగ, నాయకులు: అట్కపురం సమ్మయ్య మాదిగ, ఆయిల్ల నర్సింహులు, ఆయిల్ల స్వామి, సుందిల్ల సంతోష్, ఇప్ప అశోక్, బొల్లి బాబన్న, సంజీవ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కాకకు...కమలం పార్టీ మరియు కారు పార్టీ... మసి మసి

### తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శామ్యూల్

తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 30 జనసముద్రం న్యూస్సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో స్థానిక ధనలక్ష్మి ఫంక్షన్ హాల్లో పత్రికా విలేకరుల సమావేశంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శామ్యూల్ మాట్లాడుతూ... భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దంకా మోగిస్తుందని తెలియజేశారు ఈ కాంగ్రెస్ పార్టీ మంచి కాక మీద ఉంది ఏకాకకు అట్ కమలం పార్టీ ఇటు కారు పార్టీ మసైపోతాయని ఎద్దేవా చేశారు రేపు తుంగతుర్తిలో భువనగిరి పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్ కుమార్ ఇన్చార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరవుతున్నారు కనుక ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి ఈ రోడ్ షో ను విజయవంతం చేయవలసిందిగా కోరారు ఎన్నికల్లో చామల కిరణ్ కుమార్ రెడ్డిని లక్షకుపైగా మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో... తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి గుడిపాటి నరసయ్య పరిశీలకులు సామ అభిషేక్ రెడ్డి జిల్లా నాయకులు కిషన్ రావు ఓరుగంటి సత్యనారాయణ జిల్లా కార్యదర్శి మద్ది కృష్ణమూర్తి మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్



ఉపాధ్యక్షుడు చింతకుంట్ల వెంకన్న (బి ఎన్) అజయ్ కుమార్ కొమ్ము జోహార్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు యూత్ అధ్యక్షుడు గంగరాజు నల్లు రామచంద్రారెడ్డి ముత్యాల వెంకన్న కటకం వెంకటేశ్వర్లు కొండరాజు అనిల్ రంజిత్ వివిధ గ్రామాల అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## గౌడ సంఘ ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణోత్సవకు గౌరవ సన్మానాలు



రాజన్న సిరిసిల్ల జిల్లా.న్యూస్. జనసముద్రం, న్యూస్ ప్రతినిధి,ఏప్రిల్30. భీముని మల్లారెడ్డిపేట, గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ జమదగ్ని కల్యాణ మహోత్సవం, ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది రాజన్న సిరిసిల్ల జిల్లా టెక్స్టైల్ కో-ఆపరేట్ డైరెక్టర్ కోడూరు రవీందర్రావు, సెస్ డైరెక్టర్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గౌరవ విలేజ్ అధ్యక్షులు విలేజ్ మాజీ సర్పంచ్ ఎంపీటీసీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు రేణుక ఎల్లమ్మ కళ్యాణోత్సవం కోడూరు రవీందర్ రావు గారు మాట్లాడడం జరిగింది విలేజ్ ప్రజలకు సకల సౌకర్యములు ఆయురారోగ్యాలు పాడి పంటలు ప్రజలకు ఎల్లవేళలాఎల్లమ్మ తల్లి ఆశీర్వాదంతో ప్రజలు సుఖసంతోషాలు ఉండాలని కోరుకుంటూ రేణుక ఎల్లమ్మ తల్లి సకల సౌకర్యములు ప్రజలకు అందజేయాలని ఎల్లమ్మ తల్లి ఆశీర్వాదాలు ఉండాలని ఐదు సంవత్సరాలకు ఒకసారి జరుపుకునే శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణ్ ఉత్సవం లు జరుపుకోవాలని కోరుకోవడం మాట్లాడటం జరిగింది





## ఇంటింటి ప్రచారం ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.30,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలోని ఇందిరా నగర్ లో ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.అంతకుముందు ఆయన స్థానిక పచ్చలకట్ట సోమేశ్వరాలయంలో పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు.కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని, కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనను చూసి ప్రజలు మద్దతుగా నిలుస్తున్నారని అన్నారు.గత బీఆర ఎస్ ప్రభుత్వ అవినీతి,బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉన్నారని,కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమన్నారు.భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీ సాధిస్తామని ధీమా వ్యక్తం చేసారు.ప్రచారంలో ఆయన వెంట భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోత్నక్ ప్రమోద్ కుమార్,తంగళ్ళపల్లి రవికుమార్,బర్రె జహంగీర్,స్థానిక నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.



## భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి శ్రీ బండి సంజయ్ కుమార్ గారు పార్లమెంట్ నియోజకవర్గ మంజూరు చేసిన నిధుల

రాజన్న సిరిసిల్ల జిల్లా జనసముద్రం . న్యూస్. ప్రతినిధి. ఏప్రిల్ 30. గంభీరావుపేట్ మండల శాఖ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు ప్రజా సంక్షేమ ఫలాలను మరియు దేశ అభివృద్ధి గురించి బూత్ నెంబర్ 65 గడపగడపకు బిజెపి కార్యక్రమంలో ప్రతి ఓటరుకు వివరించి వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోడె రమేష్ అవినాష్ ప్రసాద్ ప్రకాష్ నవీన్ శ్రావణ్ ప్రసాద్ భరత్ అభి శ్రీహిత్ స్వామి నాయకులు పాల్గొన్నారు కిసాన్ మోక్ష.అధ్యక్షుడు. కోడే రమేష్ ఆధ్వర్యంలో, నిర్వహించడం జరిగింది



## మే డే విజయవంతం చేయాలి

### టీవీ ఆర్ ఎస్ కే మెదక్ జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్ డిమాండ్?

జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 30, (పాపన్నపేట) పాపన్నపేట మండల పరిధిలోని స్థానిక పాపన్నపేటలో టి వి ఆర్ ఎస్ కే మెదక్ జిల్లా అధ్యక్షుడు వారే వేణుగోపాల్ తన స్వగృహంలో మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం పోరాడి ప్రాణాలు వదిలిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ నిర్వహిస్తున్న మేడే కార్యక్రమంలో ప్రతి కార్మికుడు పాల్గొని జయప్రదం చేయాలని టీవీ ఆర్ ఎస్ కె మెదక్ జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్ పిలుపునిచ్చారు ప్రపంచవ్యాప్తంగా కార్మికుల శ్రమని దోచుకుంటున్న పెట్టుబడి దారి వ్యవస్థకి వ్యతిరేకంగా పనిగంటలు తగ్గించాలని చికాగో నగరంలో కార్మికులపై ఊచకోతకు కార్మికుల పోరాటాల రోజుగా మేడే నిర్వహిస్థాన్నారు



## బీబీనగర్ పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ సన్నాహక కార్యకర్తల సమావేశం

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.30,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ పట్టణ కేంద్రంలోని చెంగల్ వెంకట్ కిషన్ రావు స్వగృహంలో బిఆర్ఎస్ కార్యకర్తల సన్నాహక సమావేశం జరిగింది.సమావేశానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి క్యామమల్లేష్,భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి,జెడ్పీ చైర్ పర్సన్ సందీప్ రెడ్డి,చింతల వెంకటేశ్వర్ రెడ్డి,మరియు మండల నాయకులు ఎంపీపీ సుధాకర్ గౌడ్, మాజీ రైతుబంధు కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి,బీబీనగర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి,మరియు బీబీనగర్ టౌన్ లోని పట్టణ కార్యదర్శి సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, మిట్టు,రాంపల్లి జంగయ్య ,దేవరకొండ శ్రీను,పొట్ట సున్నం రాజు, కట్ట నరేష్,పంజాల ఈశ్వర్ గౌడ్,మంగ సంజీవ,దవాడి బాలయ్య,శ్రీనివాసరెడ్డి,షఫీ, మురళీ, సద్దాం, రాము, సమిత్, శ్రీకాంత్ మల్లారెడ్డి,ఇస్మాయిల్, మోసిన్,తూర్పాటి నరసింహ, రాంపల్లి కుమార్,పొట్ట వెంకటేష్, భానుక నటేశ్,ఉట్కూరి సంతు,గణేష్,రాజ లింగం, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# అసెంబ్లీ నియోజకవర్గ టిపిసిసి సోషల్ మీడియా కోఆర్డినేటరుగా మారేపల్లి కుమార్

### నియామక పత్రం అందజేసిన ఎమ్మెల్యే శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



జనసముద్రం న్యూస్ నాంపల్లి ఏప్రిల్ 30 నాంపల్లి మండలం పరిధిలోని మాందాపురం గ్రామానికి చెందిన కుమార్ మారేపల్లి గత రెండు సంవత్సరాలుగా నాంపల్లి మండల టిపిసిసి సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా పని చేశాడు.తన కష్టాన్ని గుర్తించి మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గ టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా ఎన్నికయ్యారు. కుమార్ మాట్లాడుతూ ఈ నా ఎన్నికకు సహకరించిన తెలంగాణ స్టేట్ టిపిసిసి సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ గారికి. భార్గవ్ గారికి. భువనగిరి జిల్లా కోఆర్డినేటర్ రవి. నల్గొండ మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారికి. మునుగోడు ఎమ్మెల్యే శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికి నాంపల్లి మండలం సీనియర్ నాయకులకు వివిధ గ్రామ సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపాడు. సోషల్ మీడియా అనేది కేవలం వాట్సాప్ గ్రూప్ లోకి అందుకనే కాకుండా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రావడానికి కీలక పాత్ర పోషించిందని అలాగే రానున్న రోజుల్లో రాజకీయాల పార్టీలకు వెన్నెముకల పని చేస్తుందని అన్నాడు.ప్రారంభించారు.కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని,కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనను చూసి ప్రజలు మద్దతుగా నిలుస్తున్నారని అన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వఅవినీతి,బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉన్నారని, కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమన్నారు.భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీ సాధిస్తామని ధీమా వ్యక్తం చేసారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ మునుగోడు నియోజకవర్గం నాంపల్లి తీసుకెళ్తూ మునుగోడు నియోజకవర్గంలో శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని అన్నాడు. ఈ కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గ వివిధ మండలాల టిపిసిసి సోషల్ మీడియా కోఆర్డినేటర్లు గణేష్. జగన్. శంకర్. లింగస్వామి. నాగేష్. రాజు. ముదిగొండ సైదయ్య. నాంపల్లి మండలం పరిధిలోని వివిధ గ్రామాల టిపిసిసి సోషల్ మీడియా కోఆర్డినేటర్లు తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# కరీంనగర్ రీజియన్ ఆర్సివో యేసు పాదం పదవీ విరమణ సందర్భముగా

### గురుకుల ప్రతిభా కేంద్రం అలుగునూర్ ను సందర్శించిన తెలంగాణ గురుకుల కార్యదర్శి

### సమయాన్ని వృథా చేసుకుంటే పోయిన కాలం తిరిగిరాదు

### ఐఐటి నీట్ లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

### తెలంగాణ గురుకుల కార్యదర్శి సీత లక్ష్మి



కరీంనగర్(జనసముద్రం న్యూస్):తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి 'సీత లక్ష్మి' మంగళవారము తేదీ 30.04.2024 రోజున మేరీ యేసు పాదం రీజినల్ కోఆర్డినేటర్, కరీంనగర్ రీజియన్ వారి పదవి విరమణ సందర్భముగా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభా కేంద్రం అలుగునూర్, కరీంనగర్ ను సందర్శించినారు. ఈ సందర్భముగా వారి యొక్క సేవలను కొనియాడినారు. తదుపరి కార్యక్రమములో గురుకుల కార్యదర్శి విద్యార్థులు నుద్దేశించి మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి ఈ నెల రోజులు బాగా కష్టపడి ఐఐటి మరియు నీట్ లో సీట్ సాధించాలని, ఈ నెల రోజుల విలువైన సమయాన్ని వృధా చేసుకుంటే పోయిన కాలం తిరిగిరాదని ఈ విశాలమైన ప్రపంచములో తల్లి దండ్రుల తర్వాత మంచి మిత్రులతో స్నేహం చేయవలెనని సూచించారు. విద్యార్థులు నిరాశ నిస్పృహలకు గురికావద్దని, వారు వారికీ నచ్చిన కోర్సులలో జాయిన్ అయి వారియొక్క ప్రతిభను నిరూపించుకోవలనని సూచించారు. పదవతరగతిలో 100 శాతం ఫలితాలు సాధించినందులకు 20మంది విద్యార్థులు 10/10 %ఛూా% సాధించినందులకు గాను విద్యార్థులను మరియు ప్రధానాచార్యులను పాఠశాల సిబ్బందిని అభినందించినారు.

# పదవ తరగతి ఫలితాలలో స్టేట్ ర్యాంకులు సాధించిన గాంధీజీ విద్యార్థులకు అభినందనలు తెలిపినా కోడి శ్రీనివాసులు

జనసముద్రం న్యూస్ నాంపల్లి ఏప్రిల్ 30 మార్చి 2024 పదవ తరగతి ఫలితాలలో నాంపల్లి మండల కేంద్రంలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు చెందిన విద్యార్థి నేతల్ల మనోజ్ 10/10 జిపిఏ తో స్టేట్ మొదటి ర్యాంకును, అబ్బనబోయిన అక్షిత 9.8/10 గ్రేడ్ పాయింట్లతో స్టేట్ రెండవ ర్యాంకును, నారెడ్డి భరత్ రెడ్డి, బోనగిరి మణికంఠ ఇద్దరు విద్యార్థులు 9.7 గ్రేడ్ పాయింట్లతో పాటు 100 ఉత్తీర్ణత సాధించారని గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు తెలిపారు. స్టేట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులను పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో శాలువాలు కప్పి, మెమొంటోలను అందించి అభినందించారు.ఈ సందర్భంగా డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ నాంపల్లి మండలంలో గాంధీజీ స్కూల్ విద్యార్థికి మాత్రమే 10 గ్రేడ్ పాయింట్లతో స్టేట్ ఫస్ట్ ర్యాంకును, 9.8 గ్రేడ్ పాయింట్లతో స్టేట్ రెండవ ర్యాంకును సాధించడం ఆనందంగా ఉందని, ఉత్తమ ఫలితాలు సాధించిన నలుగురు విద్యార్థులు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయాధారిత కుటుంబాలకు చెందినవారని, ఈ విద్యార్థులు భవిష్యత్తులో మంచి చదువులు చదివి, ఉన్నత లక్ష్యాల వైపు పయనించాలని ఆశించారు. నాంపల్లి పరిసర గ్రామ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని లక్ష్యంతోనే గాంధీజీ విద్యాసంస్థలకు నాంపల్లిలో స్థాపించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యా సంస్థల డైరెక్టర్స్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపాల్ బంధనాథం సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.




# పదవి విరమణ పొందిన ఆర్ఎస్ఐ బుచ్చి రాములు ని సన్మానించిన ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ . ఐపీఎస్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 30నాలుగు దశాబ్దాల కాలం పాటు పోలీసు శాఖలో విధులు నిర్వహించిన, శాంతి భద్రతలు పరిరక్షణ కోసం నిరంతరం శ్రమించి పదవి విరమణ పోందుతున్న పోలీస్ అధికారులు సేవలు నేటి తరం పోలీసులు మరువద్దని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్ తెలియజేసారు. పోలీస్ విభాగంలో సుధీర్ఘకాలం విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన ఆర్ఎస్ఐ టి. బుచ్చి రాములు గని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పదవీ విరమణ పోందిన పోలీస్ అధికారి ప్రస్తుత స్థితిగతులను అడిగితెలుసుకున్నారు. అనంతరం ఏసోయి మాట్లాడుతూ క్లిష్ట సమయాల్లో తమ కుటుంబాలకు దూరంగా వుంటూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించిన అలనాటి పోలీస్ అధికారులు నేటి తరం పోలీస్ అధికారులకు అదర్శంగా నిలుస్తారని, పదవీ విరమణ పోందిన తరువాత కుడా సమాజం నుండి గౌరవాన్ని పోందేవారు కేవలం పోలీస్ అధికారులు మాత్రమేనని, పదవీ విరమణ అనంతరం పోలీస్ అధికారులు తప్పసరిగా తమ ఆరోగ్యం పట్ల శ్రద్ద కనబరచాలని, నిరంతరం వ్యాయము, యోగా సాధన చేయాలని, పదవీవిరమణ అనంతరం ప్రభుత్వం నుండి వచ్చే ఆర్థిక లబ్దిని ప్రణాళికబద్దంగా పోదుపు చేసుకోంటూ కుటుంబ సభ్యులతో సంతోషకరమైన జీవితాన్ని గడపాలని ఎస్పీ తెలియజేసారు. ఈ కార్యక్రమములో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, ఏ.ఆర్ డిఎస్పీ విజయ్ ప్రతాప్,ఆర్.ఐ లు అనిల్ కుమార్, భాస్కర్, సోములు, సాంబశివరావు సిబ్బంది పాల్గోన్నారు.

## టెన్త్ ఫలితాల్లో టాప్ ప్లేస్ లో నిలిచిన గీతాంజలి హై స్కూల్ మహబూబాబాద్ విద్యార్థిని విద్యార్థుల ప్రభంజనం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 30తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2023 -24 10వ తరగతి పరీక్షల ఫలితాలు నేడు విడుదల చేశారు దీనిలో భాగంగా గీతాంజలి హై స్కూల్ మహబూబాబాద్ విద్యార్థిని విద్యార్థులు మొదటి సంవత్సరంలోనే చక్కటి ఫలితాలు సాధించి,100% రిజల్ట్ సాధించారు.వారిలోఎస్. గిరిజ వర్మ 9.8/10 పి. అభిలాష్ 9.2/10 డి. వర్షిత 9.2/10 టి.విగ్నేష్ 9.2/10 ఈ.జస్వంత్ 8.3/10 బి.నూతన్ 8.3/10ఏ సాయి వర్షిత్ 8.2/10 బి. రణధీర్ 7.8/10 సిహెచ్. నిక్షితా శ్రీ 7.5/10 జిపిఏ లు సాధించారు ఈ సందర్భంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ డైరెక్టర్ కె. రామకృష్ణ మరియు వైస్ ప్రిన్సిపాల్ మంజుల మాట్లాడుతూ ఈ ఘన విజయంలో అత్యుత్తమ అకాడమిక్ ప్రోగ్రాం , అత్యాధునిక విద్యా విధానాలు, అధ్యాపకుల విశేష కృషి ఈ సంచలనాలకు మూలం అని తెలిపారు . ఈ విజయం సాధించుటకు ప్రోత్సహిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు మరియు అధ్యాపకబృందానికి శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు



## పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న నెమరగోముల బిఆర్ఎస్ నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.30,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి,ఎంపిపి ఎరుకల సుధాకర్ గౌడ్ లతో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న నెమరగోముల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్,పిఎసిఎస్ డైరెక్టర్ సంకూరి నాగరాజు,బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి ఎండి.సాదక్ ఖాన్,నాయకులు నామాల కృష్ణ,తంతరపల్లి భాస్కర్ గౌడ్,వంగూరి సత్తయ్య,గొట్టిముక్కల నరేందర్ రెడ్డి,సురేందర్ రెడ్డి,కోరిమిల్ల గణేష్ రెడ్డి,వంగూరి మహేందర్ యాదవ్,నెమరగోముల వెంకటేష్,ఆమిదాల సౌశీల్,బోదాస్ గండయ్య పాల్గొన్నారు.



## వల్లభాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు

ఎల్కతుర్తి ఏప్రిల్ 30 జన సముద్రం న్యూస్ఎల్కతుర్తి మండలం పల్బాపూర్ గ్రామంలో 2023u24 విద్యాసంవత్సరం పదవ తరగతి వార్షిక పరీక్షల లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వల్బాపూర్ విద్యార్థులు 100 % ఫలితాలు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్ధము సుదర్శన్ రెడ్డి తెలిపారు దగ్గు అక్షిత అనే విద్యార్థి జిపిఏ సాధించి పాఠశాలలో మొదటి స్థానం లో నిలిచిందని తెలిపారు. విద్యార్థులకు ఆన్లైన్ ప్రగతి పత్రాలు అందజేశారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను గ్రామస్తులు తల్లి దండ్రులు గౌరవ ఎండిఓ విజయ్ కుమార్ అబినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఘురామ్, రమేష్ ,శ్రీనివాస్ రెడ్డి.సుహాసిని , శ్రీదేవి ,వెంకట స్వామి,అనిత పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మి నారాయణ స్వామిని దర్శించుకున్న బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.30,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం వెంకీర్యాల గ్రామంలోని శ్రీ లక్ష్మి నారాయణ స్వామిని మంగళవారం మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నేతలతో కలిసి భువనగిరి బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ దర్శించుకున్నారు. అనంతరం స్వామి వారిని దర్శించు కొని ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత అర్చకులు అభ్యర్థికి ఆశీర్వాదాలను అందించారు. అనంతరం అభ్యర్థిని స్థానిక నాయకులు శాలువాతో సత్కరించారు.



# తీవ్ర ఎండ దెబ్బతో యువరైతూ మృతి

### ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వ హత్యనే

### ప్రభుత్వ నిర్లక్ష్యం వలనే రైతు చనిపోయాడు

### తక్షణమే ప్రభుత్వము 25 లక్షల ఎక్స్ గ్రెషియ ఇచ్చి రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి

### -చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్‌లి

చొప్పదండి(జనసముద్రం న్యూస్):చొప్పదండి మండలం రాగంపేట గ్రామానికి చెందిన రైతు ఐతరవేణి రాజేశం వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో వడ్లను నేర్పడానికి వెళ్లి ఎండ దెబ్బతో హఠాన్మరణం పొందిన యువ రైతు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ గారు సంఘటన స్థలానికి చేరుకొని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి కృతజ్ఞ గల కారణాలను జిల్లా కలెక్టర్ గారితో ఫోన్ లో మాట్లాడి మృతుని కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వరి ధాన్యం కొనుగోలు వెంటనే జరగాలి లేకుంటే ఇలాంటి ఘటనలు పునరాగం అవుతాయి. లారీల కొరత లేకుండా చూసి కొనుగోళ్ళను వెంట వెంటనే ప్రారంభించాలని కోరడం జరిగింది



## భా జా పా ఇంటింటి ప్రచారం

## ఎం పి అభ్యర్థి శాణంపూడి సైది రెడ్డి గెలుపు ఖాయం

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్:30దేవరకొండ పట్టణంలోని అంజయ్య కాలనీ 89 బూతులో ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి గారి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని గెలిపించి మరోసారి నరేంద్ర మోడీ గారిని ప్రధానిగా చేయాలని ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నారాయణదాసు చండీశ్వర్, మీడియా కన్వీనర్ రెడ్డి శంకర్, అర్థం రమేష్, ఇరుగదేళ్ల శ్రీను, నాగేంద్ర, రవి, తదితరులు పాల్గొన్నారు

# మండు తున్నా ఎండలు

- వడ దెబ్బకు గాల్లో కలుస్తున్న ప్రాణాలు
- అజ్మ పూర్ లో 12 ఏళ్ల బాలుడు మృతి



అజ్మపురంగ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి

జనసముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్:30
పి ఎ పల్లి మండలం అజ్మాపురం గ్రామానికి చెందిన 12 ఏళ్ల బాలుడు మాచర్ల కౌశిక్ వడ దెబ్బకు మృతి చెందాడు. గత పది రోజులుగా అత్యధికంగా ఎండలు మండిపోతున్నాయి.ఎండల వేడికి తట్టుకోలేక ఎంతో మంది వడ దెబ్బకు తట్టుకోలేక పోతున్నారు.
12 బాలుడు మాచర్ల కౌశిక్ సోమ వారం స్నేహితులతో ఆడు కుంటూ ఒక్కసారిగా కుప్పకూలి పోయాడు. ఆసుపత్రి కితరలిస్తుండగా మార్గ మద్యంలో ప్రాణాలు విడిచారు. కౌశిక్ మరణం తో తల్లి దండ్రులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ కంట నీరు పెట్టు కున్నారు.బాలుని మరణం తో

# పేదింటి ఆణిముత్యం.
# చదువులో సరస్వతి పుత్రిక



తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 30 జనసముద్రం న్యూస్
సూర్యాపేట జిల్లా తుంగతుర్తి ఎస్సీ కాలనీకి చెందిన నిరుపేద కుటుంబంలో నివసిస్తున్న రెక్కాడితే గాని డొక్కాడని.... బొజ్జ వెంకన్న-సంధ్య కుమార్తె బొజ్జ దీపిక ....ఇటు కళా రంగంలో అటు చదువులో క్రీడారంగంలో ప్రతిభ కనబరుస్తూ ఉంటుంది పేదింటి ఆణిముత్యం సరస్వతీ పుత్రిక తుంగతుర్తి సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలలో చదివి 9.0జీపీఏ పాయింట్లతో ఉత్తీర్ణత సాధించి పెట్టింది బొజ్జ దీపికా మాట్లాడుతూ.... నేను కష్ట కాలంలో చదివి ఉత్తీర్ణత సాధించాను ముందు ముందు పోటీ పరీక్షలలో పాల్గొని ప్రభుత్వ ఉద్యోగం సాధించడం నా లక్ష్యమని ఆ చిన్నారి తెలియజేసింది నా తల్లిదండ్రులను ఎటువంటి ఇబ్బందులు లేకుండా సాకుతానని ధీమా వ్యక్తం చేసింది వారి కుటుంబ సభ్యులు ఇరుగుపొరుగువారు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి




జనసముద్రం న్యూస్ నాంపల్లి ఏప్రిల్ 30
నాంపల్లి మండల పరిధిలోని పసునూరు గ్రామంలో శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా నాంపల్లి జెడ్పిటిసి ఏవి రెడ్డి సహకారంతో మండల్ కోఆప్షన్ సభ్యులు ఎస్కే అబ్బాస్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ ఈనెల 29న సాయంత్రం ముగిసింది. ఈ టోర్నమెంట్లో మొదటి విజేతగా నాంపల్లి టీం,రెండవ విజేతగా పసునూరు టీం,మూడవ విజేతగా మెల్లవాయి టీం గెలుపొందారు. గెలుపొందిన క్రీడాకారులకు ప్రథమ బహుమతిగా రూ. 20,116, ద్వితీయ బహుమతిగా రూ. 15,166, తృతీయ బహుమతిగా రూ. 7,166 లు మరియు షీల్డ్ లను విజేతలకు బహుమతులు ప్రధానోత్సవం చేశారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ... క్రీడల వలన మానసికంగా, ప్రశాంతంగా, శారీరకంగా కలిగి ఉంటారని, యువత క్రీడారంగంలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు శీలం జగన్మోహన్ రెడ్డి ,మండల నాయకులు గెల్వాల్ రెడ్డి, క్రీడాకారులు ,స్థానికులు, తదితరులు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# టిడిపిలో చేరిన దాసరి సతీష్ బాబు.
# భారీ ఎత్తున అనుచరులతో చేరిక



గోకవరం జన సముద్రం న్యూస్ ఏప్రిల్.30
గోకవరం సీనియర్ నాయకులు దాసరి సతీష్ బాబు వైకాపాను వీడి పెద్ద ఎత్తున తన అనుచరులతో కలిసి టిడిపిలోకి చేరారు. గోకవరంలో ఆయన నివాసం వద్ద మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కూటమి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. దాసరి సతీష్ బాబు తో పాటు ఆయన వెంట 200 కుటుంబాల వారు పార్టీలో చేరగా వీరందరికీ జ్యోతుల నెహ్రూ కండువాలు కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు దాసరి బుచ్చిబాబు, బదిరెడ్డి అవతార్ మెహర్ బాబా, దాసరి చిన్న సతీష్, చింతల అనిల్, తామర్ల రాంబాబు, కణితి శ్రీను, ఇనకోటి రాజారావు, బీరం రత్నాజీ, ఇనకోటి వెంకటరాజు, దాసరి నాగరాజు, వెలిశెట్టి మూర్తి, దాసరి జేజేరావు, దాసరి చంద్రావు , చిటికెల శివ, చిటికెల రాము, పాలవలస రుద్రయ్య తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ కూటమిపై నమ్మకంతో సతీష్ బాబు తో పాటు ఇంతమంది పార్టీలోకి చేరడం శుభపరిణామం అన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చేపట్టబోయే కార్యక్రమాలను వివరించారు. సతీష్ బాబు మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో ఎమ్మెల్యేగా జ్యోతుల నెహ్రూను భారీ మెజారిటీతో గెలిపించుకుంటమన్నారు. అనంతరం జ్యోతుల నెహ్రూ రోడ్ షో లో పాల్గొని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొన్ని ట్రైన్ ల రద్దు తోఇబ్బంది పడుతున్న ప్రయాణికులు
# కిక్కిరిసి పోతున్న ఆర్టీసీ బస్సు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర ఏప్రిల్ 30,
మధిరనుండిఖమ్మం, విజయవాడకు అదనపు ఆర్టీసీ బస్ సర్వీస్లను నడపాలని డీఎంకు ప్రయాణికులు విజ్ఞప్తి మధిర నుండి ఖమ్మం ,విజయవాడ వెళ్లే వారి కోసం రైల్వే సౌకర్యం ఉండడంతో ఆర్టీసీ బస్సు సర్వీసులు అరకురా ఉన్న ఎటువంటి ఇబ్బందులను ప్రయాణికులు ఎదుర్కోలేదు. ప్రస్తుతం దక్షిణ మధ్య రైల్వే పరిధిలో మూడు లైన్ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో పలు రైళ్లను రద్దు చేశారు రైల్వే అధికారులు. దీనితో మధిర నుండి ఖమ్మం, విజయవాడ కు ఉద్యోగ వ్యాపార రీత్యా ప్రయాణించవలసిన ప్రజలకు సరిపోయిన ఆర్టీసీ బస్సు సర్వీసులు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని గమనించి మధిర డిపో నుండి ఉదయం, సాయంత్రం అదనపు ఆర్టీసీ సర్వీసులను ఖమ్మం విజయవాడకు నడపవలసిందిగా ప్రయాణికులు మధిర ఆర్టీసీ డిపో మేనేజర్ ను కోరుతున్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల సౌకర్యార్థం అదనపు ఆర్టీసీ సర్వీసులను నడిపి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# మే ఒకటి నుంచి నవరస థియేటర్ ఆర్ట్స్ బాలల నట శిక్షణా శిబిరం
## గోడ పత్రికను ఆవిష్కరించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి




జనసముద్రం న్యూస్, ఆర్టీసీ కాంప్లెక్స్,
విశాఖపట్నం,ఏప్రిల్30,
నవరస థియేటర్స్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాల బాలికల నట శిక్షణా శిబిరం మే నెల ఒకటవ తేదీ నుంచి మొదలవుతున్నట్లు ఆ సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి, నటుడు, దర్శకుడు పి.వి. రమణమూర్తి తెలిపారు. ఈ శిక్షణా శిబిరం గోడ పత్రికను ఆంధ్ర విశ్వ కళా పరిషత్ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి తన కార్యాలయంలో గురువారంఆవిష్కరించి,నిర్వాహకులకుఅభినందనలు అందజేశారు. నట శిక్షణా శిబిరాల నిర్వహణలో అపార అనుభవం కలిగిన నవరస థియేటర్ ఆర్ట్స్ ఈ వేసవిలో ప్రత్యేక కార్య నిర్వహిస్తున్నట్లు నట శిక్షకులు నవరస మూర్తి పేర్కొన్నారు. రంగసాయి నాటక గ్రంథాలయం సహాయ సహకారాలతో నెల రోజుల పాటు ఈ శిక్షణా శిబిరం కొనసాగుతుందని ఆయన వివరించారు. బాల - బాలికలు ఎవరైనా ఈ శిక్షణా శిబిరానికి హాజరు కావచ్చునని ఆయన తెలియజేశారు. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని టి.ఎస్.ఆర్ కాంప్లెక్స్ లో గల రంగసాయి నాటక గ్రంథాలయంలో ఈ నట శిక్షణ శిబిరం కొనసాగుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు యన్.యన్.ఆర్, ప్రముఖ నటి హేమా వెంకటేశ్వరి, డా. కె. వెంకట్రావు, బి కృష్ణమూర్తి, ఎన్.తేజా తదితరులు పాల్గొన్నారు. 2010లో మొదలు పెట్టిన నట శిక్షణ శిబిరాలు ఇప్పటి వరకు 14 నిర్వహించినట్లు ఆయన చెప్పారు. 30 రోజుల నట శిక్షణ శిబిరంలో పాల్గొనేవారు 98484 61959 లేదా 86395 07458 నెంబర్ల కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని పి.వి.రమణమూర్తి విజ్ఞప్తి చేశారు.

# పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించిన జెసి శ్యాంప్రసాద్
## ఎలక్షన్ ప్రక్రియపై సూచనలు



జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 30,
పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల.
రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ మాచర్ల నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఏ. శ్యాం ప్రసాద్ పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. సమీక్షలో గురజాల డీఎస్పీ పల్లం రాజు, ఎస్హెచ్ఓలు, సీఐలకు ఎన్నికల ప్రక్రియ పై పలు సూచనలు చేశారు. ముఖ్యంగా అంతర్రాష్ట్ర చెక్పోస్టుల వద్ద పటిష్ట నిఘా, లా అండ్ ఆర్డర్, సువిధ అనుమతులు, పోలింగ్ రోజు ముందు తీసుకోవాల్సిన చర్యలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై కేసులు నమోదు అంశాలపై క్షేత్రస్థాయి సమీక్ష నిర్వహించారు. అలాగే 2019లో పోలింగ్ రోజున ఎదురైనా సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుత ఎన్నికల దృష్ట్యా తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలోని ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో ఓటును వినియోగించుకునేలా పోలీస్ శాఖ తరపున అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. సమీక్షలో తహసిల్దార్ మంజునాథరెడ్డి, సీఐలు సురేష్, శరత్ బాబు, ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి, ఈఎస్ఎంఎస్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# బీసీలకు రాజ్యాధికారం టిడిపి తోనే సాధ్యం: బ్రహ్మారెడ్డి



జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 30, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల.
బీసీలకు రాజ్యాధికారం టిడిపి తోనే సాధ్యమవుతుందని ఎన్డీఏ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. మంగళవారం మాచర్ల పురపాలక సంఘ పరిధిలోని 25వ వార్డుకి చెందిన ఎల్లబోయిన శివ, ఎల్లబోయిన మల్లికార్జున ఆధ్వర్యంలో బీసీ, ఎస్సీ, ఎస్టి, మైనార్టీ 50 కుటుంబాల వారు వైసీపీ పార్టీని వీడి టీడీపీలో చేరారు. వీరందరికీ జూలకంటి బ్రహ్మారెడ్డి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ, బీసీ డిక్లరేషన్ ద్వారా బీసీల రక్షణ చట్టం ఏర్పాటు చేసి వారికి తెలుగుదేశం పార్టీ రక్షణ కవచాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన తెలిపారు. దామాషా ప్రకారం కార్పొరేషన్ లో ఏర్పాటు చేసి వారి ఆర్థిక అభివృద్ధికి నిధులు కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఐదువేల కోట్లతో ఆదరణ పథకాన్ని పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. బీసీ, ఎస్సీ మైనార్టీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ అందిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో కొమ్మర దుర్గారావు, ఎనుముల కేశవరెడ్డి, జనసేన పార్టీ మాచర్ల నియోజకవర్గం అధికార ప్రతినిధి నక్షత్రపు ప్రసాదరావు, మదర్ సాహెబ్, పటాన్ బాబు ఖాన్, గుత్తికొండ సత్యనారాయణ రెడ్డి, శివ నారాయణ, నాగరాజు, శీను, కోటేశ్వరరావు, కాశీపతి, మదిన, వినోద్, తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షల్లో మండల ప్రథమ స్థానంలో నిలిచిన బాలిక శైనాష్ ను సత్కరించిన ఎమ్మెల్యే



యాదాద్రి భువనగిరి జిల్లా
ఏప్రిల్.30,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్
బీబీనగర్:
ప్రభుత్వ పాఠశాలలో మండలంలోని పదవ తరగతి ప్రథమ ఉత్తీర్ణులుగా నిలిచిన బాలిక.కొండమడుగు జడ్.పి.హెచ్.ఎస్ప్రభుత్వపాఠశాలలో చదువుకొని బీబీనగర్ మండలంలోని ప్రథమస్థానంలోనిలిచిన మహాదేవ పూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ శైనాష్ తండ్రి ఖలీల్ పాషా ని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సంతోషం వ్యక్తం చేసి శాలువాతో సత్కరించి మిఠాయి తినిపించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మాయికి పై చదువుల కొరకై ఎలాంటి సాయమైనా చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,నాయకులు దండెం ప్రభాకర్,తూపల్లి కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఫలితాలను చూసి విద్యార్థులను కించపరచవద్దు: సీఐ తిరుపతిరెడ్డి




కామేపల్లి మండలం జనసముద్రం ఏప్రిల్ 30:
రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన పదవతరగతి ఫలితాలలో కామేపల్లి మండల వ్యాప్తంగా విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు మీ పిల్లల ఫలితాలను చూసి వారిని ప్రోత్సహించాలని సింగరేణి తిరుపతి రెడ్డి అన్నారు.ఈ మేరకు మంగళవారం విలేకరుల సమావేశంలో సిఐ మాట్లాడుతూ ఫలితాలు చూసి ప్రోత్సహించండి కానీ వాళ్లని నిందించడం, కించపరచడం చేయొద్దని సూచించారు. ఒకవేళ దురదృష్ట వశాత్తు ఫలితం సాధించకపోయిన ఫెయిల్ అయిన పోయేదేమీ లేదని, మళ్లీ అవకాశం ఉంటుందని సప్లమెంటరీ రాసి పాస్ కావచ్చని తెలిపారు. ఫెయిల్ అయినంత మాత్రాన జీవితంఅయిపోయినట్లు కాదని, మనో ధైర్యంగా విద్యార్థులు ఉండాలని సూచించారు

# పీఎం నరేంద్ర మోడీ విశాల్ జనసభకు వెళ్లిన పాపన్నపేట మండల గ్రామ బిజెపి నాయకులు



జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 30, (పాపన్నపేట)
పాపన్నపేట మండల పరిధిలోని పలు గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు అల్లాదుర్గంలోని మోడీ విశాల్ సభకు పాపన్నపేట మండల అధ్యక్షుడు భికొండ రాములు, ఓ బి సి అధ్యక్షుడు వడ్ల సంతోష్ మరియు పార్టీ కార్యకర్తలు సమావేశానికి హాజరయ్యారు మండలం మొత్తం బిజెపి జెండాలతో జై బిజెపి అంటూ పిలుపునిచ్చారు అనంతరం మండలాధ్యక్షుడు మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి గెలుపు ఖాయమని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలోకుమార్,వెంకట్,సుధాకర్, తదితరులు పాల్గొన్నారు

# క్రికెట్ పోటీలను ప్రారంభించిన మాజీ టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ నాయక్



దామరచర్ల మండలం.ఏప్రిల్ 30.(జనసముద్రం న్యూస్):
అడవిదేవులపల్లి మండలం చింతచెట్టు తండా లో బంగారు మైసమ్మ తల్లి జాతర సందర్భంగా నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలను కమిటీ సభ్యులు నిర్వహిస్తున్నారు.ఇట్టి క్రికెట్ పోటీల కు ముఖ్య అతిథులుగా మాజీ టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని పోటీలను ప్రారంభించారు,అనంతరం వారు మాట్లాడుతూ యువత క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని నియోజకవర్గ స్థాయి నుండి రాష్ట్రస్థాయికి క్రీడలలో పాల్గొని ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు.ఇట్టి కార్యక్రమంలో సూర్య నాయక్,పూల్‌సింగ్‌నాయక్,బాలునాయక్,శ్రీను,స్వామి,బంగారు,మోతిలాల్,పరశురాం,చంప్ల,రమేష్,చిరంజీవి,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కు అనుకూలంగా ఉంది

-రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షి
- ఎంపీ అభ్యర్థి క్యాంప్ ఆఫీస్ లో మెదక్ పార్లమెంట్ ఎన్నిక పై రివ్యూ

జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 30 పటాన్చెరు : మెదక్ పార్లమెంటు ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్నాయని తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షి అన్నారు. మంగళవారం చిట్కుల్ లోని ఎంపీ అభ్యర్థి క్యాంపు కార్యాలయంలో ఏఐసీసీ సెక్రెటరీ,మెదక్ పార్లమెంటు ఇంచార్జ్ విశ్వనాద్ తో కలిసి దీపాదాస్ మున్షి ఎన్నికలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. దీనికి ఎంపీ అభ్యర్థి నీలం మధు, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మెదక్



డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, సంగారెడ్డి డిసిసి అధ్యక్షులు నిర్మల జగ్గారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా దీపదాస్ మున్షి ఎన్నికల వేళ స్టాటజీ ఎలా ఉండాలన్న దానిపై దిశా నిర్దేశం చేశారు. ఎన్నికలకు కొద్దిరోజులే గడువు ఉందని, ఈ పది రోజులు శ్రమించాలని సూచించారు. అలాగే కష్టపడి పని చేసిన వారికి గుర్తింపు



ఉంటుందని పేర్కొన్నారు. సమావేశంలో పటాన్ చెరు ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్, గజ్వేల్ ఇన్చార్జి తూముకుంట నర్సిరెడ్డి, దుబ్బాక ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, నర్సాపూర్ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, సిద్ధిపేట ఇంచార్జి ఇన్చార్జి పూజల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలను అమలు చేయని కాంగ్రెస్

## –అలవి కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కు పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి :కటికం సత్తయ్య గౌడ్,

జనసముద్రం న్యూస్
మునగాల మండల ప్రతినిధి ఏప్రిల్ 30

మునగాల :గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలకు అమలు కాని ఆరు గ్యారెంటీ హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి ప్రజలను నమ్మించి అధికారం చేపట్టి తెలంగాణ ప్రజలను నయవంచన చేసిన ఈ కాంగ్రెస్ పార్టీకి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పాలని బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటు ఎన్నికల పరిశీలకులు కటికం సత్తయ్య గౌడ్ ప్రజలను కోరారు, మంగళవారం బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చి 100 రోజుల్లో అమలు చేస్తామని ప్రజలను మభ్యపెట్టి నయవంచన చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నేటికి ఏ ఒక్క గ్యారెంటీ పథకం అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని అన్నారు, తెలంగాణలో కెసిఆర్ నాయకత్వంలో గత పదేళ్ల కాలంలో రాష్ట్రంలో రైతులు అన్ని వర్గాల ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అంది మంచి పరిపాలన



అందిందని అన్నారు,నేటికీ రైతులకు రైతుబంధు, కరెంటు, మంచినీళ్లు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సాగర్ ఎడమ కాల్వ ద్వారా నీళ్లు పోతున్న ఈ నల్లగొండ పార్లమెంటు పరిధిలో ఉన్న ఇద్దరు మంత్రులు ఈ జిల్లా వాసులకు తాగునీరు అందించలేని అసమర్ధ మంత్రులు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఏ ముఖం పెట్టుకొని ప్రజలను ఓట్లు అడుగుతున్నారు అని అన్నారు, కెసిఆర్ దిగిపోగానే తెలంగాణ ఈ మూడు నెలల్లో మళ్లీ 15 ఏళ్ల వెనక్కి వెళ్లిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు, ప్రజలు మంచినీళ్లకు కరెంటుకు రోడ్లు ఎక్కె పరిస్థితులు వచ్చాయని, కెసిఆర్ అధికారంలో ఉండగా ఏ ఒక్క ఆడబిడ్డ మంచి నీటి కొరకు బిందెలు తీసుకుని రోడ్డు ఎక్కిన సందర్భం ఈ పదేళ్లలో ఎక్కడ లేదని అన్నారు,కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు నెలలు కాకముందే జనాలు మంచినీటికి అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ మోసాన్ని గ్రహించి ఎన్నికల్లో తెలంగాణకు శ్రీరామరక్ష అయిన బిఆర్ఎస్ పార్టీని ఈ ఎన్నికల్లో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు, ఆరు గ్యారంటీలను అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీని అడుగుతుంటే బూతులతో సమాధానాలు దేవుళ్లపై ప్రమాణాలు తప్ప ఈ తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేసింది శూన్యమని అన్నారు, అదేవిధంగా మే 4వ తారీఖున కోదాడలో రోడ్డు షో కార్యక్రమానికి బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు,ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుంకరి అజయ్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తొగరు రమేష్,,సొసైటీ చైర్మన్లు కందిబండ సత్యనారాయణ, తొగరు సీతారాములు, మండల కార్యదర్శి ఎలక వెంకటరెడ్డి, కోలా ఉపేందర్ రావు,ఉడుం కృష్ణ ,నాగిరెడ్డి,ఎల్ పి రామయ్య,గన్నా నరసింహారావు, ఋషి వెంకన్న, ప్రతాపరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతగల పౌరులుగా ఎన్నికలలో అక్రమాలు, ఉల్లంఘన పై ఫిర్యాదు చేయాలనుకుంటే సి విజిల్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతమ్

మేడ్చల్ మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ ఏప్రిల్: బాధ్యతగల పౌరులుగా ఎన్నికలలో అక్రమాలు, ఉల్లంఘన పై ఫిర్యాదు చేయాలనుకుంటే సి విజిల్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఎలక్షన్ కమిషన్ రూపొందించిన సి -విజిల్ ను మొబైల్ లోయాప్ లో గూగుల్ పే స్టోర్ లో డౌన్లోడ్ చేసుకొని,మొబైల్ నందు నెంబర్ ద్వారా దానిలో రిజిస్టర్ చేసుకోవాలి తదుపరి ఓటిపి వస్తుందని దానిని నమోదు చేస్తే సి -విజిల్ యాప్ సిద్ధమైనట్లే అని, దాని ద్వారా మీరు ఎన్నికల అక్రమాలపై ఫిర్యాదు చేయొచ్చని ఎన్నికల అధికారి అన్నారు. ఎన్నికల నియమావళి కి భిన్నంగా ఉన్న దేనిపైన అయిన ఫిర్యాదు చేయొచ్చని సి- విజిల్ యాప్ ద్వారా ఎవరైనా డబ్బు పంపకాలు, ఉచితాలు, ఓటర్లనుప్రలోభపెట్టిన,మద్యంసరఫరా చేసిన, నేరపూరిత చర్యలతో భయభ్రాంతులకు గురిచేసిన, లెక్కకు మించిన ఖర్చు చేసిన, మతపరమైన ప్రసంగాలు చేసిన, ఫిర్యాదులు తాజాగా ఫోటోలు తీసి మరియు వీడియోలు, ఆడియో రికార్డ్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చని ఎక్కడైతే ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరిగిందో దానికి సంబంధించిన ఫోటో లేదావీడియో,తీసి యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు



.100 నిమిషాల లోపే ఉల్లంఘన పై చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.సి-విజిల్ యాప్ లో అప్లోడ్ చేసిన ఫిర్యాదులను చేసిన వెంటనే జిల్లా ఎన్నికల అధికారి నియంత్రణలో గల మానిటరింగ్ సెల్ కు తెలుస్తుందని,తదుపరి ఐదు నిమిషాలలోపు క్షేత్ర పరిశీలన అధికారి అయిన ఎఫ్.ఎస్. టి బృందం విచారణ నిమిత్తం పంపబడుతుందన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీం 15 నిమిషాల్లో ఫిర్యాదులో తెలిపిన స్థలమునకు చేరుకొని క్షేత్ర విచారణ చేసి 30 నిమిషాలలో వివరాలు సేకరిస్తారు తమ నివేదికను సంబంధిత రిటర్నింగ్ అధికారికి నివేదిస్తారు. దానిపై రిటర్నింగ్ అధికారి 50 నిమిషాల్లో నివేదికను పరిశీలించి ఎన్నికల నియమావళి ఉల్లంఘన జరిగినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

కలెక్టరేట్ కార్యాలయంలో 24 గంటలు సి విజిల్ యాప్ఫిర్యాదులపైపర్యవేక్షించడంజరుగుతుందన్నారు. ఫిర్యాదు చేసిన వారి పేర్లను, సెల్ నెంబర్లను, గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

సి-విజిల్ లో ఫిర్యాదు చేసే వ్యక్తులు పక్కా ఆధారాలతో ఫిర్యాదు చేయాలని,తీరా ఆ ప్రదేశానికి చేరుకునే లోపు ఆధారాలు లేకుండా ఉండటం వలన సమయం వృధా చేయటం జరిగిందని, క్రితం లో ఇలాంటి పొరపాట్లు గమనించడం జరిగిందన్నారు. కావున ఆధారాలు పక్కా రుజువులతో ఉన్నప్పుడే ఫిర్యాదులు చేయాలని తెలిపారు.

జిల్లావ్యాప్తంగా ఈ రోజు వరకు సి- విజిల్ యాప్ ద్వారా 40 కేసులు పరిష్కరించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు.

# యువతను మోసగించిన బిజెపిని ఓడించండి:డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్ పిలుపు

జనసముద్రం న్యూస్
(మునగాల ప్రతినిధి) ఏప్రిల్ 30

ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని 2014 సాధారణ ఎన్నికల సమయంలో బిజెపి పార్టీ,నరేంద్ర మోడీ దేశ యువతకు చేసిన వాగ్దానం అమలు చేయకుండా యువతను మోసగించిదని అలాంటి మతతత్వ పార్టీ బిజెపిని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్ పిలుపునిచ్చారు.ఈ రోజు మునగాల మండలం నేలమర్రి గ్రామంలో జరిగిన డివైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ, గత పదేండ్లుగా బీజేపీనే కేంద్రంలో అధికారంలో ఉండి ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగాలు కల్పించాల్సిన బాధ్యత ఉన్న మోడీ ,బిజెపి మాట మార్చి నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేశారని అన్నారు.మోడీ ఇస్తానన్న రెండు కోట్ల ఉద్యోగాలు ఎక్కడ? అని యువత ప్రశ్నిస్తే, పకోడీలు అమ్ముకోవడం కూడా ఉద్యోగం లాంటిదేనని, దేశ యువతను అవమానించేలా



మాట్లాడారనీ తెలిపారు.బిజెపి పాలకులు ఉద్యోగాలుఇవ్వకుండాయువతనుమోసగించినందు కు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని యువతను కోరారు.

ఇచ్చిన మాట ప్రకారం కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలు ఊడగొట్టి, నిరుద్యోగ యువత నోట్లోమట్టి కొట్టింది ఎవరు మోడీ కాదా? అని ప్రశ్నించారు.పచ్చి అబద్ధాలు, మోసపూరిత మాటలే తప్ప ఉద్యోగాల జాడలేదనీ,మేక్ ఇన్ ఇండియా, స్కిల్ ఇండియా, స్టాటప్ ఇండియా అనే మోసపూరిత నినాదాలతో ప్రచార ఆర్భాటమే తప్పయువతకుజరిగినప్రయోజనంశూన్యమన్నారు. కొత్తఉద్యోగాలుఇవ్వకపోగాయువతనునట్టేటముంచి ంది.స్వాతంత్ర్య అనంతరం దేశంలో ఎన్నడూ లేని విధంగా, బిజెపి పదేండ్ల పాలనలో ప్రపంచ దేశాలతో పోలిస్తే భారత్ లోనే ఎక్కువ నిరుద్యోగం పెరిగిపోయిందని అన్నారు. బిజెపి 10 ఏళ్ల పాలనాకాలంలో విద్యా ఉపాధి ఉద్యోగ కల్పనకు చర్యలు చేపట్టకుండా నిరంతరం మత విద్వేషాలు భావోద్వేగాలు రెచ్చగొడుతూ రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నించిందన్నారు.మరొక సారి ఎన్నికల్లో మత ఉద్రిక్తలు రెచ్చగొట్టి అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తుందన్నారు. దేశ రక్షణ కొరకు రాజ్యాంగ ప్రజాస్వామ్య హక్కుల కొరకు బిజెపిని ఓడించాల్సిన అవసరం ఉందని యువతను ఉద్దేశించి అన్నారు అందుకనే యువత చైతన్యవంతంగా ఆలోచించి బిజెపిని ఓడించాల్సిన అవసరం ఉందని కోరారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు బచ్చలకూరసురేందర్,బచ్చలకూరసికిందర్,సోమప ంగు సూర్య తేజ,సాయితేజ,గోపి,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు

యాదాద్రి భువనగిరి జిల్లా
ఏప్రిల్. 30,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ పదవతరగతి ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించింది.10 జీపీఏ సాధించిన మాదిరెడ్డి రిత్విక మరియు 9.8 జీపీఏ సాధించిన విద్యార్థులని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శాలువాతో సత్కరించి, విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు.విద్యార్థుల తల్లిదండ్రులకు వారి శుభాకాంక్షలు తెలియజేసారు.మాదిరెడ్డి రిత్విక రెడ్డి 10 జిపిఏ సాదించగా 17 మంది విద్యార్థులు 9 పైగా జిపిఏ సాధించడం గమనార్హం.దాదాపు గా 50% పైన విద్యార్థులు 9 పైగా జిపిఏ సాధించడం పాఠశాల విద్యా ప్రమాణాలను నిరూపిస్తుంది అని పాఠశాల ప్రిన్సిపాల్ రఘు అఖిల పేర్కొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల



ఆవరణ లో భానసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు..

# మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం



కామేపల్లి మండలం జనసముద్రం ఏప్రిల్ 30:
మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం పాత లింగాల గ్రామంలో ఉదయం 9:00 గంటలకు జరుగును.

ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసన సభ్యులు గౌరవ శ్రీ కోరం కనకయ్య గారు,
టిపిసిసి జనరల్ సెక్రెటరీ గౌరవ శ్రీ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి , ఇల్లందు నియోజకవర్గ ఎన్నికల కోఆర్డినేటర్ గౌరవ శ్రీ వెన్నం శ్రీకాంత్ రెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ గౌరవ శ్రీమతి పగడాల మంజుల గార్లు మరియు మిత్ర పక్షాలు సిపిఎం,సీపీఐ,టిడిపి మండల నాయకులు పాల్గొంటున్నారు కావున, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, బూత్ కమిటీ కన్వీనర్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తప్పకుండా విచ్చేసి, సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయవలసిందిగా మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రతి ఒక్కరికి మనవి గింజల నరసింహారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు-కామేపల్లి

# సురక్షితమైన స్వేచ్ఛయుత మరియు శాంతియుత ఎన్నికలను అంధరం కలిసి నిర్వహిద్ధాం






మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా
ఏప్రిల్ 30 జనసముద్రం ప్రతినిధి

జవహర్ నగర్ పోలీస్ ఆధ్వర్యంలో రాబోవు పార్లమెంటరీ ఎలక్షన్లో ప్రజలు ఎటువంటి భయభ్రాంతులకు మరియు ప్రలోభాలకు గురికాకుండా వారు తమకు నచ్చిన నాయకుని ఓటు ద్వారా ఎన్నుకొనుటకు స్వేచ్ఛ వాతావరణాన్ని కల్పిస్తూ వారిలో మనోధైర్యాన్ని నింపుటలో భాగంగా , బాలాజీ నగర్ లోని సంతోష్ నగర్, మార్వాడి కాలనీ , శివాజీ నగర్, ముత్తుస్వామి కాలనీ మరియు వికలాంగుల కాలనీ లలో జవహర్ నగర్ సిఐ , డి ఐ, ఎస్సైలు మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది సీఏపీఎఫ్ బలగాలతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది

# ఎన్నికల ఖర్చును తప్పక నమోదు చేయాలి

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఎప్రిల్.30

పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చును తప్పనిసరిగా నమోదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.

మంగళవారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రచిత్ రాజ్, , వ్యయ పరిశీలకులు ఉమాకాంత దృపాటీ, రాం కుమార్ గోపాల్, పోలీస్ అబ్జర్వర్ చరణ్ జిత్ సింగ్ సమక్షంలో ఎన్నికల బరిలో నిలిచిన అభ్యరులు, వారి ప్రతినిధులకు ఎన్నికల వ్యయంపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా అబ్జర్వర్లు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాలను ఖచ్చితంగా పాటించాలని, ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి, కేంద్ర బలగాలతో చెక్ పోస్టుల వద్ద నిరంతరం 24ఐ7 పటిష్ట బందోబస్తు నిర్వహిస్తుంటారని, సర్టిఫికేషన్ అనుమతులను నిర్ధారిత సమయంలో పొందాలని,




తప్పకుండా ఎన్నికలకు సంబంధించిన ప్రతీ ఖర్చు ను రిజిస్టర్ చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు సహాయ రిటర్నింగ్ అధికారులు లెనిన్ వత్సల్ టొప్పో, ఎం.డేవిడ్, మహబూబాబాద్ ఆర్డీఓ ఎల్.అలివేలు, తహసీల్దార్ భగవాన్ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నగరంలో అత్యుత్తమ ఫలితాలు సాధించారు ప్రన్ ట్యూషన్ లోని విద్యార్థులు




మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఏప్రిల్ 30
జనసముద్రం వార్త ప్రతినిధి

ఈ రోజు విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అంబేద్కర్ నగరంలోని ప్రన్ ట్యూషన్ విద్యార్థులు చక్కటి ప్రతిభను కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించారని, ప్రన్ ట్యూషన్స్ యజమాని ఎన్ రమేష్ తెలిపారు.

పలితాలు సాధించిన వారిలో అబ్దుల్ రుమాన్ మరియు అశ్విని 10/10 GPA సాధించారు.